بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **8**

సంచిక : **34**

వార్షిక చందా 600/-రూ॥

**24 ఆగష్టు 2023 క్రీ, శ. 06 సఫర్ 1445 హి,ఖ. 24 జహూర్ 1402 హి, శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَرَحۡمَتِیۡ وَسِعَتۡ کُلَّ شَیۡءٍ ؕ
فَسَاَکۡتُبُہَا لِلَّذِیۡنَ یَتَّقُوۡنَ
وَیُؤۡتُوۡنَ الزَّکٰوۃَ وَالَّذِیۡنَ
ہُمۡ بِاٰیٰتِنَا یُؤۡمِنُوۡنَ (اعراف:157)

**అనువాదం: నా అనుగ్రహము ప్రతి దానిని ఆవహించియున్నది. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్య మొనరింతును. (ఆరాఫ్ : 157).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

**ఈ ఇహలోకం నుండే స్వర్గధాయక జీవితం ప్రారంభం కానప్పుడు, ఈ ప్రపంచంలోనే ఆ అనుభూతిని అస్వాధించ నప్పుడు, సంతృప్తి చెందనప్పుడు, నిశ్చింత కల్గనప్పుడు, ఈ ప్రపంచంలోనే ఏమి పొందనప్పుడు మరి ప్రజలు ఎందుకు పరలోకంలో స్వర్గం లభిస్తుందని కలలు కంటున్నారు. అలాంటి కలలు ఫలించవు.**

### ప్రార్ధనల వాస్తవికత:

ఒకరైతు నేలను సాగుచేసినట్లుగా మానవుడు కూడ అన్ని రకాల చెడులను, మలినాలను, కల్మషాలను మనస్సు అనే నేలలో నుండి తొలిగించివేసి, దానిని పవిత్రం చేసుకోవడాన్నే ఆరాధన అంటారు. ....... అదే విధముగా మనస్సు అనే నేలలో బండరాళ్ళు, గులకరాళ్ళు, ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరంగా చేసుకొను ప్రక్రియను అనగా కేవలం మనోసంకల్పసిద్ధినే స్థిరపర్చుకొనుటను కూడ ప్రార్ధన అంటారు. ఈ క్రమంలోనే మనం ఒక అద్దంను బాగుగా తుడిచి శుభ్రపర్చినచో అందులో మన రూపమే కనిపిస్తుంది. ఒకవేళ నేలను చదును చేసినచో అట్టి నేలలో రకరకాల పండ్ల మొక్కలు మొలుస్తాయి, పంటలు పండుతాయి. కావున ప్రార్ధించడమే లక్ష్యముగా సృష్టించబడిన మానవుడు ఒకవేళ మనస్సు పవిత్రంను చేసుకున్నచో, అందులో నుండి అన్ని రకాల ఈర్ష, రాగద్వేషాలను, కుట్ర కుతంత్రాలు వంటి వాటిని తొలిగించుకున్న చో అట్టి మనస్సులో భగవంతుడు కనిపిస్తాడు.

### స్వర్గం మరియు నరకం:

వాస్తవమేమనగా స్వర్గధాయకమైన జీవనం ఈ ఇహలోకం నుండియే ప్రారంభమవుతుంది. కావున ఈ దృష్ట్యా చూసినచో భగవంతుడు మరియు అవతారపురుషుల నుండి పూర్తిగా దూరము ఉంటూ ఏకాంతంగా జీవించే జీవితమే నరక ప్రాయపు జీవితం అనబడుతుంది. నిజానికి మరణించిన తరువాత లభించునట్టి స్వర్గం ఈ ఇహలోక స్వర్గం కంటే శాశ్వతమైనది. అందుకే స్వర్గధాయక జీవనం పొందు వారు స్వర్గపు మాధుర్యములను రుచించునప్పుడు హాజల్లజి రుజిఖ్నా మిన్ ఖబ్లూ (బఖ్రాహ్: 26) అని ఆశ్చర్యపోతారు. కాని ఇహ లోకంలో మానవునికి లభించునట్టి స్వర్గము ఖద్ అఫ్లహ మన్ జక్కాహా (అశ్శంష్: 10) ను ఆచరిచడం ద్వారా లభిస్తుంది. మానవుడు ప్రార్ధనల యొక్క భావాన్ని , సారాన్ని పొందిన తరువాత అతనిపై అల్లాహ్ తాలా యొక్క పవిత్రమైన అనుగ్రహాల, కారుణ్యాల పరంపర తెరుచుకుంటుంది. ఫలితముగా పరలోకములో లభించునట్టి, బహిర్గమవునట్టి, అనుభూతినిచ్చు నట్టి అనుగ్రహాలు ఈ ఇహలోకంలోనే వారు ఆధ్యాత్మిక పరంగా పొందుతారు. కావున గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమనగా ఈ ఇహలోకం నుండే స్వర్గధాయక జీవితం ప్రారంభం కానప్పుడు, ఈ ప్రపంచంలోనే ఆ అనుభూతిని అస్వాధించ నప్పుడు, సంతృప్తి చెందనప్పుడు, నిశ్చింత కల్గనప్పుడు, ఈ ప్రపంచంలోనే ఏమి పొందనప్పుడు మరి ప్రజలు ఎందుకు పరలోకంలో స్వర్గం లభిస్తుందని కలలు కంటున్నారు. అలాంటి కలలు ఫలించవు. వాస్తవమేమనగా అలాంటి వారు మన్ కాన ఫీ హాజిహిల్ ఆఅమా ఫహువ ఫిల్ ఆఖిరతి ఆఅమా (బనీ ఇస్రాయిల్: 73)ను పోలిన వారై ఉంటారు. అందుకే ఎప్పటి వరకైతే మనస్సు అనే నేల నుండి రాళ్ళు, బండలను తొలగించి చదును చేసుకోనంత వరకు, దానిని అద్దం వలే ప్రతిబింభించునట్లు శుభ్రపర్చుకోనంత వరకు, సుర్మా వలె సూక్ష్మముగా మార్చుకోనంత వరకు చేతులు ముడుచుకొని కూర్చొనకుము.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 472, ప్రచురణ 2018, ఖాదియాన్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### ఖుర్ఆన్ 7 పారాయణ విధానాలలో అవతరించినది.

(2419) హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి యల్లాహు తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. హజ్రత్ హష్షామ్ బిన్ హకీం బిన్ హజామి రజి ఫుర్ఖాన్ అధ్యాయంను నేను చేయునట్టి పారాయణ విధానంనకు వేరుగా పారాయణం చేయుచుండగా విన్నాను. నిజానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే నాకు ఈ అధ్యాయపు పారాయణంను నేర్పించారు. కావున వారి రజి ని హెచ్చరించాలనుకున్నాను. కాని వారు రజి నమాజ్ పూర్తి చేసుకొను నంత వరకు వేచి ఉన్నాను. ఆ తరువాత నేను వారి చాతి పై నుండి దుప్పటిని పట్టుకొని వారి రజిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు లాక్కొచ్చాను. ఆపై ఇలా విన్నవించుకున్నాను. ఓ రసూలుల్లాహ్ (స) మీరు నాకు (ఫుర్ఖాన్ అధ్యాయమును ) నేర్పించిన దానికి వేరు విధముగా వీరు (హష్షామ్ రజి) పారాయణం చేస్తుండగా నేను విన్నాను. అందుకు హుజూర్ (స) వారిని వదిలి పెట్టుము అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) వారిని పారాయణం చేయుమని ఆదేశించారు. కావున వారు రజి పారాయణం చేశారు. అప్పుడు హుజూర్ (స) ఈ అధ్యాయణం ఈ విధముగానే అతరించినది. అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) నన్ను పారాయణం చేయమని ఆదేశించారు. అందుకు నేను కూడ పారయణయం చేసి వినిపించాను. అప్పుడు కూడ హుజూర్ (స) ఈ అధ్యాయణం ఈ విధముగానే అవతరించినది అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం 7 పారాయణ విధానాలలో అవతరించినది. కావున మీకు ఏ విధానం సులువుగా ఉంటుందో ఆ పారాయన విధానంను మీరు అవలంభించ వచ్చును.

(నహీ బుఖారి కితాబుల్ ఖుసూమాత్ సంపుటి 4, ప్రచురణ ఖాదియాన్ 2008)

**దూలికి అనే పదానికి 3 అర్థాలున్నాయి. ప్రతి అర్థం ఒక్కొక్క నమాజ్ సమయాన్ని సూచిస్తుంది.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు బనీ ఇస్రాయిల్ అధ్యాయపు 79వ సూక్తి “**అఖిమిస్సలాత లిదులూకి శ్శంషి ఇలా ఘసఖిల్లయిలి వ ఖుర్ఆనల్ ఫజరి ఇన్న ఖుర్ఆనల్ ఫజ్రి కాన మష్హూద**”ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

ఈ సూక్తులలో భవిష్యత్తులో ఎదురయ్యే అతి భయంకరమైన కష్టాలను ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉండాలని ముసల్మానులకు తెలియజేయడమైనది. మొదటిది: ప్రస్థానం తరువాత బహిర్గముతగా దైవారాధకులుగా పిలువబడే జాతులతో పోటి వడి వలసి వస్తుంది. అలాంటి సమయంలో ముసల్మానుల అలసత్వం అన్యజాతుల వారికి ఆరోపణలు చేయుటకు కారణం కావచ్చును. రెండవది ముసల్మానులకు త్వరలోనే విజయాలు సిద్ధించవచ్చును. అప్పుడు వారు ప్రార్ధనలలో అలసత్వం వహించవచ్చును. అందుకే ఈ రెండు అంశాలను దృష్టిలో ఉంచుకొని ఇస్లాంపై శత్రువులు ఆరోపణలు చే అవకాశాన్ని కల్పించవద్దని, మరియు అలసత్వం వహించి దేవుని అనుగ్రహాలను చేజార్చుకోకూడదని ముసల్మానులను హెచ్చరించడం జరిగింది.

ఈ సూక్తిలో 5 పర్యాయముల నమాజ్‌ల సమయాన్ని గూర్చి కూడ తెల్పడం జరిగింది. దూలికి అనే పదానికి 3 అర్థాలున్నాయి. ప్రతి అర్థం ఒక్కొక్క నమాజ్ సమయాన్ని సూచిస్తుంది.

(1) మాలత్ వ జాలత్ అన్ కబ్‌దిస్సమాఇ అనగా తిరోగమణాన్ని కూడ దూలికి అంటారు. ఇందులో జొహర్ నమాజ్ సమయం వెలువడుతుంది. (2) అస్ఫర్రత్ అనగా సూర్యుడు పసుపు రంగులోకి మారుతున్న సమయాన్ని కూడ దూలికి అని అంటారు. ఇందులో అసర్ నమాజ్ సమయం సూచించబడింది. (3) ఘురబత్ అనగా సూర్యుడు అస్తమించిన సమయాన్ని కూడ దూలికి అంటారు.

( 8వ పేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

బద్ర్ యుద్ధానికి సంబంధించి ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మరియు కథనాలు వివరించబడ్డాయి. బద్ర్ యుద్ధం ముగిసింది. సర్వశక్తిమంతుడైన అల్లా హ్ అవిశ్వాసులకు అపజేయాన్ని కల్గించాడు. ముందు చెప్పినట్లుగా 70 మంది అవిశ్వాసులు చంపబడ్డారు,

జీవిత చరిత్ర పుస్తకాలలో "అవిశ్వాసుల శవాలను వారు చంపబడిన ప్రదేశాల నుండి తొలగించాలి."దైవ ప్రవక్త! (స) చెప్పారని వ్రాయబడింది: బదర్ యుద్ధం ప్రారంభమయ్యే ముందు వారు చంపబడే ప్రదేశాలను హుజూర్ (స) ముందుగానే చూపించారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా పేర్కొన్నాడు: " దైవ ప్రవక్తా! (స) విగ్రహారాధకులు చంపబడే ప్రదేశాలను చూపించారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏ జాతినైన యుద్ధంలో ఓడించినప్పుడు హుజూర్ (స) మూడు రాత్రులు ఆ ప్రాంతంలోనే ఉండేవారు. కావున దైవ ప్రవక్త (స) బదర్‌లో మూడు రాత్రులు ఉన్న తరువాత మూడవ రోజున, తమ ఒంటెకు కజావ కట్టుకోమని ఆదేశించారు. ఒంటెకు జీను కట్టిన తరువాత, దైవ ప్రవక్త (స) తన సహచరులతో కలిసి బయలుదేరారు.

ఖురైష్‌లకు చెందిన కొందరు తమ చనిపోయిన వారి గురించి దుఃఖించినప్పుడు, మరికొందరు వారితో ఇలా అన్నారు, "ఇలా చేయకండి, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరులకు ఈ వార్త అందితే, వారు మీ దుఃఖకరమైన స్థితిని చూసి సంతోషిస్తారు. మీరు జాగ్రత్తగా ఆలోచించే వరకు జైలులో ఉన్న వారిని తిరిగి తీసుకురావడానికి ఎవరినీ పంపవద్దు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరులు ఖైదీల విడుదల విషయంలో మీతో కఠినంగా వ్యవహరించ కుండ ఉండడానికి దుఃఖించకండి లేదా ఖైదీలను విడిపించడానికి ఎటువంటి ప్రయత్నం చేయవద్దు.

"బదర్ యుద్ధం తరువాత, ముస్లింలు కొంతమంది మక్కా వాసులను ఖైదీలుగా పట్టుకున్నారు. ఈ క్రమంలో ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఏమి చేయాలి? అని సహచరుల నుండి సలహా కోరారు. హజ్రత్ ఉమర్ రజి వారిని చంపివేయాలని అభిప్రాయపడ్డారు, కాని హజ్రత్ అబూబకర్ రజి మాత్రం పరిహారం తీసుకొని వారిని విడుదల చేయాలని అభిప్రాయపడ్డారు.

జుమా నమాజ్‌ల తర్వాత, నేను రెండు పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలు చదువిస్తాను. మొదటి ప్రస్తావన రాణా అబ్దుల్ హమీద్ ఖాన్ సాహిబ్ ఖత్తాగిది. వీరు మిషనరీగా మరియు నాయబ్ నాజిమ్ మాల్ వక్ఫ్-ఎ-జాదిద్, పాకిస్తాన్‌గా పనిచేస్తున్నారు. 70 ఏళ్ల వయసులో ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలాహి రాజీవూన్.

తదుపరి అంత్యక్రియలు అమెరికాలో మిషనరీగా ఉన్న గౌరవనీయులైన ముబాషర్ అహ్మద్ సాహిబ్ భార్య నుస్రత్ జహాన్ అహ్మద్ సాహిబా గారిది. వారు ఇటీవలే మృతి చెందారు. ఇన్నా లిల్లాహ్ వ ఇన్నా ఇలాహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14జులై 2023 (14 వఫా 1402)మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

బద్ర్ యుద్ధానికి సంబంధించి ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మరియు కథనాలు వివరించబడ్డాయి. బద్ర్ యుద్ధం ముగిసింది. సర్వశక్తిమంతుడైన అల్లా హ్ అవిశ్వాసులకు అపజేయాన్ని కల్గించాడు. ముందు చెప్పినట్లుగా 70 మంది అవిశ్వాసులు చంపబడ్డారు, వారిలో అనేక మంది ప్రముఖులు, నాయకులు ఉన్నారు. ఖురైష్‌ల ఈ ముఖ్యుల ఖననానికి సంబంధించి సహీహ్ అల్-బుఖారీలో ఇలా వ్రాయబడింది, హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ రజి ఇలా పేర్కొన్నాడు: "ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాబా దగ్గర తన ప్రార్థనలు చేస్తున్నారు. (అతను ఈ సంఘటనకు ముందు జరిగిన సంఘటనలను వివరించాడు.) దైవ ప్రవక్త (స) కాబా దగ్గర తన ప్రార్థనలు చేస్తున్నప్పుడు, ఖురైష్‌లచే ప్రేరేపించబడిన కొంతమంది, వారిలో అత్యంత దౌర్భాగ్యుడైన ఒక వ్యక్తి ఒక జంతువు యొక్క దుర్గంధపు పదార్థాలను దైవ ప్రవక్త (స) సాష్టాంగ లో ఉన్నప్పుడు. దైవ ప్రవక్త (స) భుజాల మధ్య ఉంచాడు. ఫలితముగా దైవ ప్రవక్త (స) సాష్టాంగంలోనే ఉండిపోయారు. అది చూసి ఈ వ్యక్తులు తమ అపహాస్యాన్ని కొనసాగించారు. ఈ విషయాన్ని అప్పట్లో బాలికైన హజ్రత్ ఫాతిమా రజి కు ఎవరో చెప్పారు. వారు పరిగెత్తుకుంటూ వచ్చి దైవ ప్రవక్త (స) సాష్టాంగంలో ఉండగానే దైవ ప్రవక్త (స) భుజాల నుండి వాటిని తొలిగించారు. అంటే, హజ్రత్ ఫాతిమా రజిఆ బరువైన ఆంత్రాలను తొలగించారు. ఆపై హజ్రత్ ఫాతిమా రజి వారి చెడులను ఎండగట్టారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం తన నమాజు పూర్తి చేసినప్పుడు ఇలా వేడుకున్నారు: 'ఓ అల్లాహ్! ఖురైషులకు గుణపాఠం నెర్పుము. ఓ అల్లాహ్! ఖురైషులకు గుణపాఠం నెర్పుము. ఓ అల్లాహ్! ఖురైషులకు గుణపాఠం నెర్పుము. దీనిని అనుసరించి, దైవ ప్రవక్తా (స) వారి పేర్లతో దుఆ చేశారు. 'ఓ అల్లా! అమర్ బిన్ హిషామ్, ఉత్బా బిన్ రబియా, షైబా బిన్ రబియా, వలీద్ బిన్ ఉత్బా, ఉమయ్య బిన్ ఖలఫ్, ఉక్బా బిన్ అబీ ముయత్ మరియు ఉమారా బిన్ వాలిద్‌లకు గుణపాఠం చెప్పుము. " హజ్రత్ అబ్దుల్లాహ్ రజి ఇంకా ఇలా వివరిస్తున్నారు: ' అల్లాహ్ ప్రమాణం! బదర్ రోజున, నేను వారి శవాలను నేలపై పడి ఉండడాన్ని నా స్వంత కళ్లతో చూశాను, (అంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేర్కొన్న వ్యక్తులు). ఆ తర్వాత వారిని బదర్‌లోని ఒక బావిలోకి ఈడ్చుకెళ్లి అందులో పడేశారు. దీనిని అనుసరించి,దైవ ప్రవక్తా! (స) ఇలా అన్నారు: 'గుంటలో ఉన్నవారు శపించబడ్డారు.

(సహి బుఖారిచ కితాబు స్వలాత్ బాబుల్ మిర్రాతు తత్‌రహ్ అనిల్ ముసల్లా షైయిఅ మినల్ అజా, కథనం సంఖ్య 520)

అదే విధముగా జీవిత చరిత్ర పుస్తకాలలో "అవిశ్వాసుల శవాలను వారు చంపబడిన ప్రదేశాల నుండి తొలగించాలి."దైవ ప్రవక్త! (స) చెప్పారని వ్రాయబడింది: బదర్ యుద్ధం ప్రారంభమయ్యే ముందు వారు చంపబడే ప్రదేశాలను హుజూర్ (స) ముందుగానే చూపించారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా పేర్కొన్నాడు: " దైవ ప్రవక్తా! (స) విగ్రహారాధకులు చంపబడే ప్రదేశాలను చూపించారు. ఈ ప్రదేశాలను చూపిస్తూ, దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు: 'దేవుడు కోరుకుంటే, రేపు 'ఉత్బా బిన్ రబియా ఇక్కడే చంపబడతాడు, ఇక్కడే షైబా బిన్ రబియా చంపబడతాడు, ఇక్కడే ఉమయ్య బిన్ ఖలాఫ్ చంపబడతాడు, ఇక్కడ అబూ జహల్ బిన్ హిషామ్

చంపబడతాడు. ఇక్కడ ఫలాన వ్యక్తి చంపబడుతాడు. ఆc హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన చేతితో వారు చంపబడే ప్రదేశాలను ఖచ్చితముగా చూపించారు. మరుసటి రోజు ఉదయం, బదర్ యుద్ధం జరిగింది. ఆc హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన శుభప్రదమైన చేతిని చూపిన ప్రదేశంలోనే చంపబడినవారు పడిఉన్నారు. కొంచం కూడ అటు ఇటు పడలేదు. (సిరత్-ఉల్-హలబియా, సంపుటి 2, పుట 245, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

హ్జ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. యుద్ధం ముగిసిన తరువాత, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసుల శవాలన్నింటినీ ఒక గుంటలో వేయమని ఆదేశించారు. కావున ఉమయ్య బిన్ ఖలాఫ్ మినహా మిగిలిన వారందరినీ ఒక గుంటలో పడేసారు. అతని శరీరం అతని కవచంలో ఉబ్బిపోయింది మరియు వారు అతనిని ఎత్తడానికి ప్రయత్నించినప్పుడు, అతని మాంసపు భాగాలు బయటకు వస్తాయి. అందువల్ల, అతను ఆ స్థలంలోనే ఇసుక మరియు రాళ్లతో సమాధి చేశారు.

(సిరత్ ఇబ్న్ హిషామ్, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 2001, పేజి 435)

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసుల మృతదేహాలను గుంటలో పడవేయమని ఆదేశించినప్పుడు, ఉత్బా బిన్ రబియాను కూడా తీసుకెళ్లి గుంటలో పడేశారు. ఆ సమయంలో ఉత్బా కుమారుడైన అబూ హుదైఫా రజి ముఖములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అసంతృప్తిని చూశారు. అతడు ఇస్లాంను స్వీకరించాడు. కానీ అతని తండ్రి అవిశ్వాసిగానే ఉన్నాడు. మొత్తానికి దైవ ప్రవక్త (స) "ఓ అబూ హుజైఫా, బహుశా మీరు మీ తండ్రి విషయంలో అసంతృప్తిగా ఉన్నట్లుగా ఉన్నారు." అని అడిగారు. అందుకు వారు రజి " ఓ అల్లాహ్ ప్రవక్త! లేదు, నాకు అతనిపై గాని అతని మరణం పట్ల ఎటువంటి చింతన లేదు. కాని నా తండ్రి మంచి సలహాదారుడు, సహనం మరియు గౌరవప్రదమైన వ్యక్తి అని నాకు తెలుసు, కాబట్టి ఆ లక్షణాలు (అంటే ఆయన పేర్కొన్న ఈ మంచి లక్షణాలు) అతన్ని ఇస్లాం వైపుకు తీసుకువస్తాయని నేను ఆశించాను. కాని అతని మరణంను చూసినప్పుడు, అతను ఇస్లాంను స్వీకరిస్తాడని నేను ఆశించినప్పటికీ, అతడు తిరస్కరించాడు. ఆ విషయాన్ని నేను జ్ఞాపకం చేసుకున్నాను, కావున ఇది నాకు బాధ కలిగించింది." అని సమాధానం ఇచ్చారు. అందుకు ఆc హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం అనగా హ్జ్రత్ హుజైఫా రజి శ్రేయస్సు కోసం, ఉజ్వల భవిష్యత్తు కోసం దుఆ చేశారు.

(సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ . సంపుటి 4, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, 1993, పేజీలు. 56-57బెహ్రూత్ )

హ్జ్రత్ అబూ తలహా అన్సారీ రజి ఇలా ఉల్లేఖించారు. బదర్ యుద్ధం రోజున, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌లకు చెందిన 24 మంది నాయకులకు సంబంధించి వారిని బదర్‌లో ఉన్నటు వంటి బావులలో ఒక బావిలో పడవేయమని ఆదేశించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏ జాతినైన యుద్ధంలో ఓడించినప్పుడు హుజూర్ (స) మూడు రాత్రులు ఆ ప్రాంతంలోనే ఉండేవారు. కావున దైవ ప్రవక్త (స) బదర్‌లో మూడు రాత్రులు ఉన్న తరువాత మూడవ రోజున, తమ ఒంటెకు కజావ కట్టుకోమని ఆదేశించారు. ఒంటెకు జీను కట్టిన తరువాత, దైవ ప్రవక్త (స) తన సహచరులతో కలిసి బయలుదేరారు. హుజూర్ (స) ఏదో ఒక ప్రత్యేకమైన పని కోసం బయలు దేరుతున్నారని మేము అర్థం చేసుకున్నాము. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసులను ఖననం చేసిన బావి అంచుకు చేరుకున్నారు. హుజూర్ (స) మరణించిన వారిని మరియు వారి తండ్రులను పేరు పెట్టి ఇలా అన్నారు, "ఓ ఫలాన కొడుకా!, ఓ ఫలాన కొడుకా! అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) పట్ల విధేయత చూపడం మీకు ఇష్టం లేదు కదా? ఇప్పుడు మీరు ఈ విషయంలో సంతోషంగా ఉన్నారా?. ఎందుకంటే మా దేవుడు మాతో చేసిన వాగ్దానాలు నిజం కావడాన్ని మేము చూశాము. కావున మీరు కూడ మీ దేవుడు మీతో చేసిన వాగ్దానాలను పొందినారా?.

అబూ తలహా రజి ఇలా పేర్కొన్నారు. హ్జ్రత్ ఉమర్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స) మీరు ఆ శవాలతో ఇలా ఎందుకు మాట్లాడుతున్నారు?. వారిలో ప్రాణాలు లేవు, వారందరు శవాలుగా ఉన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానం ఇచ్చారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రయాణం! నేను మాట్లాడిన మాటలను మీ కంటే వారు చాల బాగుగా వింటున్నారు. (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మాఘాజీ, హదీస్ 3976)

సిరత్ ఇబ్నే హిషామ్‌లోలో ఈ ఇది క్రింది విధంగా నమోదు చేయబడింది: "ఓ కందకంలోని ప్రజలారా! మీరు మీ ప్రవక్తకు అత్యంత దౌర్భాగ్యులుగా నిరూపించబడ్డారు. మీరు నన్ను తిరస్కరించారు, ఇతరులు నా నిజాయితీకి సాక్ష్యమిచ్చారు. మీరు నన్ను నా స్వదేశం నుండి బహిష్కరించారు, ఇతరులు నాకు రక్షణ కల్పించారు. మీరు నాకు వ్యతిరేకంగా యుద్ధం చేసారు, ఇతరులు నాకు మద్దతు ఇచ్చారు. మరల హుజూర్ (స) ఇలా అన్నారు: హల్ వజద్‌తుం మా వఅదకుం రబ్బుకుం హఖ్ఖన్? మీ ప్రభువు మీతో చేసిన వాగ్దానం విషయాన్ని మీరు నిజంగా పొందారా?.(సిరత్ ఇబ్న్ హిషామ్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 2001, పేజి 435)

హ్జ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి సీరతు ఖాతమున్నబియ్యీన్ (స)లో ఈ ఘటనను గూర్చి ఈ క్రింది విధంగా రాశారు: "తిరిగి వచ్చే ముందు, హుజూర్ (స) ఖురైషుల నాయకులను ఖననం చేసిన గొయ్యి వద్దకు వెళ్లి, వారిలో ప్రతి ఒక్కరి పేర్లను పిలిచి, ఇలా అడిగారు. హల్ వజద్త్తుం మా వఅదకుముల్లాహు హఖ్ఖన్ ఫ ఇన్ని వజద్త్తు మా వఅదనియల్లాహు హఖ్ఖన్ అనగా 'దేవుడు నా ద్వారా నీకు చేసిన వాగ్దానాన్ని నిజంగా పొందారా? నిశ్చయంగా, దేవుడు నాతో చేసిన వాగ్దానాన్ని నేను నిజంగా పొందాను . మరల ఇలా అన్నారు. యా అహలల్ ఖలీబి బిఇస అషీరతిన్నబియ్యి కుంతుం లి నబియ్యికుం కజ్జబ్‌తుమూని వ సదఖనియన్నాసు వ అఖ్‌రజ్‌తుమూని వ నసరనియన్నాసు. అనగా ""ఓ గొయ్యిలో పాతబడిన ప్రజలారా! మీరు మీ ప్రవక్త యొక్క అత్యంత దౌర్భాగ్యుల బంధువులని నిరూపించారు. మీరు నన్ను తిరస్కరించారు, ఇతరులు నా నిజాయితీకి సాక్ష్యమిచ్చారు. మీరు నన్ను నా స్వదేశం నుండి బహిష్కరించారు, ఇతరులు నాకు రక్షణ కల్పించారు. మీరు నాకు వ్యతిరేకంగా యుద్ధం చేసారు, ఇతరులు నాకు మద్దతు ఇచ్చారు. "హ్జ్రత్ ఉమర్ రజి ఇలా విన్నవించుకున్నారు: 'ఓ అల్లాహ్ ప్రవక్తా (స)! వారు చనిపోయారు, వారు ఇప్పుడు మీ మాటలను ఎలా వినగలరు.? అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు, 'మీరు ఇప్పుడు నా మాట వినడం కంటే వారు నా మాటను బాగా వింటున్నారు.'

మరో మాటలో చెప్పాలంటే, వారు అన్ని సత్యాలు స్పష్టంగా కనిపించే స్థితికి చేరుకున్నారు మరియు ముసుగు లేకుండా ఉన్నారు. హుజూర్ (స) గారి ఈ పదాలు " పైన పేర్కొనబడిన పదాలు" నొప్పి మరియు వేదన యొక్క మిశ్రమ భావోద్వేగాలను కలిగి ఉన్నాయి. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆ సమయంలోవారు అనుభవించిన భావోద్వేగాల స్థితిని కొంతవరకు అంచనా వేయవచ్చు. ఖురైషుల వ్యతిరేకతల గత చరిత్ర ఆ సమయంలో దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కళ్ల ముందు ఉన్నట్లు అనిపిస్తుంది, మరియు జ్ఞాపకాల ప్రపంచంలో, హుజూర్ (స) ఒక్కొక్క పేజీని తిరగవేస్తున్నట్లుగా మరియు చదువుతున్నప్పుడు హుజూర్ (స) హృదయం చలించిపోయింది. దైవ ప్రవక్త (స) గారి ఈ పదాలు ఈ యుద్ధాల శ్రేణిని ప్రారంభించే బాధ్యత పూర్తిగా మక్కా అవిశ్వాసులదే ననేందుకు సాక్ష్యం నిస్తున్నాయి. ముందుగా తెల్పినట్లుగా హుజూర్ (స) పదాల ఖతల్‌తుమూని వ నసరనియన్నాసు ద్వారా కూడ ఈ విషయం స్పష్టమవుతుంది. అనగా ''ఓ నాజాతి ప్రజలారా! మీరు నాకు వ్యతిరేకంగా యుద్ధం చేసారు, ఇతరులు నాకు మద్దతు ఇచ్చారు. ఆc హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ పదాల ద్వారా ఈ యుద్ధాలు అవిశ్వాసులచే ప్రారంభించబడ్డాయని మరియు హుజూర్ (స) కేవలం తమ స్వీయ రక్షణ కోసం ఖడ్గాన్ని ఎత్తవలసి వచ్చిందని విశ్వసించారు. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట364-365)

ఈ యుద్ధంలో ఆc హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహత్యముల ప్రస్తావన కూడ గలదు. వాటిలో ఒకటి జీవిత చరిత్ర పుస్తకంలో ఈ విధముగా గలదు. దానిని ఇబ్న్ ఇసహాక్ ఇలా పేర్కొన్నాడు:

బదర్ యుద్ధం రోజున ఉకాషా బిన్ మిహ్సన్ రజి తన ఖడ్గంతో పోరాడుతున్నాడు, అది వారి చేతిలో విరిగిపోతుంది. వారు దైవ ప్రవక్త (స) వద్దకు వెళ్ళారు. దైవ ప్రవక్త (స) వారికి ఒక కర్రను ఇచ్చారు, 'ఓ ఉకాషా, దీనితో అవిశ్వాసులతో పోరాడు' అని చెప్పారు. ఉకాషా రజి దానిని పట్టుకుని పోరాడినారు. చేతి కర్ర చాలా పొడవైన ఒక ఖడ్గంలా మారింది. అది ఖడ్గం కంటే చాలా బలంగా ఉంది దాని కొన తెల్లటి రంగులో ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లా హ్ ముస్లింలకు విజయం ప్రసాదించే వరకు వారు రజి దానితోనే పోరాడుతూనే ఉన్నారు. కథకుడు ఇలా పేర్కొన్నాడు, "ఈ ఖడ్గానికి 'ఔన్' అనే పేరు పెట్టారు. ముసల్మా కజాబ్‌తో జరిగిన యుద్ధంలో వీరు రజి అమరవీరుడు అయ్యే వరకు, అన్ని యుద్ధాలలో ఈ ఖడ్గాన్ని ఉపయోగిస్తూ ధైర్య సాహసాలను ప్రదర్శించారు.

(సిరత్ ఇబ్న్ హిషామ్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 2001, పేజి 434)

మరొక మహత్యరూపంలో హుజూర్ (స) గారి శుభప్రదమైన లాలాజలం మరియు చేతి సమర్థతకు సంబంధించి ఒక అద్భుతం నమోదు చేయబడింది. హజ్రత్ ఖతాదహ్ రజికు బదర్ యుద్ధంలో కంటికి దెబ్బ తగిలింది. ఫలితముగా కన్ను గ్రుడ్డు వారి చెంపపైన వ్రేలాడసాగింది. ఇంకా చెప్పాలంటే, అతని కనుగుడ్డు దాని కను బొమ్మలో నుండి బయటకు వచ్చింది. దాన్ని విడదీసి పక్కన పడేద్దామనుకున్నాడు. సహచరులు రజి ఈ విషయాన్ని దైవ ప్రవక్తకు తెలియజేశారు. అందుకు దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు. "లేదు, అతను ఇలా చేయకూడదు." అప్పుడు హుజూర్ (స)హజ్రత్ ఖతాదహ్ రజిను పిలిచి, తమ అరచేతితో దానిని తిరిగి దాని కన్నులో ఉంచారు. హజ్రత్ ఖతాదహ్ రజి తన కంటికి ఎప్పుడో గాయమైందనే విషయాన్ని మరచిపోయాడని నివేదించారు. వారి కన్ను తిరిగి బాగుచేయబడింది. అంతేగాకా గాయపడిన వారి కన్ను బయటకు వచ్చిందో లేదో చెప్పలేని విధంగా నయం చేయబడింది. నిజానికి, ఈ గాయపడిన కన్ను వారి రెండవ కన్ను కంటే అందంగా కనిపించింది.

(సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ ఫి సిరత్ ఖైర్ అల్-'ఇబాద్, సంపుటి 4, పుట 53, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్ 1993, )

కొన్ని పుస్తకాలలో, నయం చేయబడిన కంటికి సంబంధించిన ఈ సంఘటన ఉహుద్ యుద్ధంలో జరిగిందని చెప్పబడింది, మరికొందరు ఇది ఖందఖ్ యుద్ధం సమయంలో జరిగిందని పేర్కొన్నారు.

(ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 371, ఖతాదహ్ బిన్ నుఅమాన్ రజి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016)

అయితే, ఈ అద్భుతం బదర్ యుద్ధం గురించి కూడా ప్రస్తావించబడింది.

అవిశ్వాసుల ఓటమి వార్త మక్కాకు ఎలా చేరింది? ఈ విషయం ఈ విధముగా పేర్కొనబడింది. విగ్రహారాధకులు బదర్ యుద్ధభూమి నుండి గందరగోళం, మరియు భయాందోళనలతో మక్కా వైపు పారిపోయినట్లు నమోదు చేయబడింది. అవమానం మరియు భయంతో, వారు మక్కాలో ఎలా ప్రవేశించాలో తెలియక వాపోయారు.

మక్కాకు ఖురైష్‌ల ఓటమి వార్తను అందించిన మొదటి వ్యక్తి హైతమాన్ బిన్ అయ్యాన్ బిన్ అబ్దుల్లా. ఇతడు తర్వాత ఇస్లాం స్వీకరించాడు. ప్రజలు ఏమి జరిగిందని అతనిని అడిగారు. అందుకు అతడు "ఉత్బా బిన్ రబియా, షైబా బిన్ రబియా, అబూ అల్-హకం బిన్ హిషామ్ (అనగా, అబూ జహల్), ఉమయ్య బిన్ ఖలాఫ్ మరియు మరికొందరు నాయకులు చంపబడ్డారు" అని బదులిచ్చారు. అతడు చంపబడిన ఖురైష్ నాయకులను జాబితా చెప్పడం ప్రారంభించినప్పుడు, అతను చెప్పేది ప్రజలు నమ్మలేకపోయారు. హాతీమ్‌లో కూర్చున్న సఫ్వాన్ బిన్ ఉమయ్య ఇది విని, "నాకు అర్థం కాలేదు. ఈ వ్యక్తికి పిచ్చి పట్టినట్లు అనిపిస్తుంది. ధృవీకరించడానికి, సఫ్వాన్ బిన్ ఉమయ్య ఎక్కడున్నాడో అతనిని అడగండి. (అంటే అతను తన గురించి విచారించాడు.) ప్రజలు సఫ్వాన్ బిన్ ఉమయ్య గురించి అడిగారు. అతను ఇలా జవాబిచ్చాడు, "చూడండి, అతను హాతీమ్‌లో కూర్చున్నాడు. నాకు పిచ్చి లేదు, నేను ప్రతిదీ స్పష్టంగా చూస్తున్నాను. దేవుని ప్రమాణం! అతని తండ్రి మరియు సోదరుడు చంపబడటాన్ని నేను నా కళ్లతో చూశాను. అని చెప్పాడు. అప్పుడు వారు ఈ వ్యక్తి నిజం చెబుతున్నాడని గ్రహించారు. ఈ విధంగా, మక్కా ప్రజలు బదర్ యుద్ధభూమిలో తమ ఘోర పరాజయాన్ని తెలుసుకున్నారు. ఇది వారిని చాలా ప్రతికూలంగా ప్రభావితం చేసింది, ముస్లింలు తమ దుఃఖాన్ని చూసి సంతోషించకుండా వారు మరణించిన వారి సంతాపాన్ని నిషేధించారు.

(అల్-రహీక్ అల్-మఖ్తుమ్, 307-308 మక్తబస్సలఫైయిన్) (ఉస్దుల్ ఘాబా ఫి మారిఫతుస్సహాబా, సంపుటి 2, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, పేజి 2003)

ఖురైష్‌లకు చెందిన కొందరు తమ చనిపోయిన వారి గురించి దుఃఖించినప్పుడు, మరికొందరు వారితో ఇలా అన్నారు, "ఇలా చేయకండి, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరులకు ఈ వార్త అందితే, వారు మీ దుఃఖకరమైన స్థితిని చూసి సంతోషిస్తారు. మీరు జాగ్రత్తగా ఆలోచించే వరకు జైలులో ఉన్న వారిని తిరిగి తీసుకురావడానికి ఎవరినీ పంపవద్దు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరులు ఖైదీల విడుదల విషయంలో మీతో కఠినంగా వ్యవహరించ కుండ ఉండడానికి దుఃఖించకండి లేదా ఖైదీలను విడిపించడానికి ఎటువంటి ప్రయత్నం చేయవద్దు.

(సిరత్ ఇబ్న్ హిషామ్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 2001, పేజి 441)

విజయ వార్త మదీనా ప్రజలకు ఎలా చేరింది? వారి ప్రతిస్పందనకు సంబంధించి ఇలా పేర్కొనబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లా బిన్ రవహ రజిను మదీనాలోని ఎత్తైన ప్రాంతానికి మరియు హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజిను మదీనా దిగువ ప్రాంతానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన ప్రవక్తకు ప్రసాదించిన సంతోషవార్త తెలియజేయడానికి పంపించారు. (సిరత్ ఇబ్న్ హిషామ్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 2001, పేజీలు. 437-438)

హజ్రత్ ఉసామాహ్ బిన్ జైద్ రజి ఇలా వివరిస్తున్నారు: ' రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె మరియు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి శ్రీమతి హజ్రత్ రుకయ్యా రజి సమాధిపై మేము మట్టిని చదును చేసినప్పుడు ఈ వార్త మాకు చేరింది. వారు అప్పటికే కన్నుమూసారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ రుకయ్యా రజిను చూసుకోవడానికి నన్ను హజ్రత్ ఉస్మన్ రజితో మదీనాలో ఉండమని ఆదేశించారు. . నేను మా నాన్న హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజి వద్దకు వచ్చాను, ఆ సమయంలో వారి చుట్టూ ప్రజలు ఉన్నారు. వారు రజి ఇలా ప్రకటించారు. 'ఉత్బా బిన్ రబియా, షైబా బిన్ రబియా, అబూ జహల్ బిన్ హిషామ్, జమాహ్ బిన్ అస్వద్, అబూ అల్-బఖ్తరీ, ఆస్ బిన్ హిషామ్, ఉమయ్య బిన్ ఖలఫ్ మరియు హజ్జాజ్ ఇద్దరు కుమారులు, నుబాయ్ మరియు మునాబెహ్ . ', చంపబడ్డారు.'"

(సిరత్ ఇబ్న్ హిషామ్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 2001, పేజి 438)

కాని మదీనాలో కపటవాదులు, యూదులు ముస్లిములు చిత్తుగా ఓడిపోయారని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హతమయ్యారని పుకార్లు ప్రచారం చేశారు. ఈ పుకార్ల యొక్క అనిశ్చితి మధ్య హజ్రత్ జైద్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెపై స్వారీ చేస్తూ మదీనాలోకి ప్రవేశించారు, అందుకు యూదులు మరియు కపటులు ఉత్సాహంగా "ఇదిగో! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చంపబడ్డారు. అందుకే జైద్ రజి వారి (స) ఒంటెపై స్వారీ చేస్తున్నాడు అని ప్రచారం చేయసాగారు. కాని హజ్రత్ జైద్ రజి ఉత్బా, షైబా, అబూ జహల్ మరియు ఉమ్మయ్యలు అందరూ చంపబడ్డారనిప్రకటించినప్పుడు, కపటులు "ఇది ఎలా సాధ్యమవుతుంది?" బహుశా ముస్లింల ఓటమి మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం జైద్ ను స్పృహ కోల్పోయేలా చేశాయి, అందుకే అతను అలాంటి మాటలు చెబుతున్నాడు.'' అని మాట్లాడుకోసాగారు. మక్కాలోని అవిశ్వాసుల స్పందన ఉన్నట్లుగానే మదీనాలోని కపటులు మరియు యూదుల స్పందన ఉంది. హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి ఇలా కొనసాగించాడు, "నేను మదీనాలో వారి మాటలు వింటున్నందున, నేను మా తండ్రి జైద్ రజినఱు పక్కకు తీసుకొని, 'నాన్నా, మీరు చెప్పేది నిజమేనా?' అని అడిగాను, అందుకు వారు 'కుమారా, దేవుడి సాక్షిగా చెబుతున్నాను. ఇది నిజంగా జరిగింది మరియు నేను నిజం చెబుతున్నాను.'" అని అన్నారు. ఈ వార్త విన్నప్పుడు, విజయవంతమైన ప్రవక్తకు ఘనస్వాగతం పలుకుటకు ప్రజలు తండోపతండాలుగా గుమిగూడారు. ఈ విజయం పట్ల ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి రావడం కోసం వారు ఆసక్తిగా ఎదురుచూశారు. ముస్లింలందరూ ఈ యుద్ధంలో పాల్గొనలేదు, ఎందుకంటే వారు మదీనా నుండి బయలుదేరినప్పుడు, వారు యుద్ధంలో పోరాడాలని అనుకోలేదు. ప్రవక్త (స) రాక గురించి తెలుసుకున్న కొందరు ముస్లింలు మదీనా వెలుపలికి వచ్చి హుజూర్ (స)కు స్వాగతం పలికారు. వారు రౌహా ప్రాంతంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిశారు. వారి ఆనందం చూడ ముచ్చటగా ఉంది. అవిశ్వాసులపై విజయం సాధించినందుకు వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలోకి ప్రవేశించారు, అక్కడ మిగిలిన ముస్లింలు హుజూర్ (స)కు స్వాగతం పలికారు.

(దైరా మఆరిఫ్-ఎ-సిరత్ ముహమ్మద్ రసూలుల్లా, సంపుటి 6, పేజీలు. 233-234)

ఈ యుద్ధంలో సమకూరిన యుద్ధ సంపదకు సంబంధించి ఇలా ప్రస్తావించబడింది. ఈ విజయంతో, ముస్లింలు 150 ఒంటెలు మరియు 10 గుర్రాలను అందుకున్నారు. ఇది కాకుండా, వారు ఆయుధాల నుండి బట్టల వరకు పెద్ద మొత్తంలో చర్మాలు, తడిసిన తోలు, ఉన్ని మొదలైన వివిధ వస్తువులను సంపాదించారు. ఇవి విగ్రహారాధకులు వ్యాపారం కోసం తెచ్చిన వస్తువులు. (అస్-సిరత్-ఉల్-హలబియా, సంపుటి 2, పుట 252, దారుల్-కుతుబ్ఇల్మియా, 2002,)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ భాగాన్ని కూడ తన సహచరులకు సమానమైన వాటాగా తీసుకున్నారు. ఈ యుద్ధంలో సహచరులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఒక ఖడ్గాన్ని ప్రక్కకు తీశారు. అబూ జహల్ ఒంటెల నుండి ఒక ఒంటెను ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇచ్చారు. దాని ముక్కు లోపల వెండి ఉంగరం ఉంది. (మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఘుజావత్ అల్-నబీ, పేజీలు. 43-44, కరాచీ, 2013)

ఈ ఖడ్గము మరియు ఒంటెకు చరిత్ర పుస్తకాలలో గొప్ప ప్రాముఖ్యత ఇవ్వబడింది. ఇందుకు చెందిన వివరాలు ఇలా ఉన్నాయి. పైన పేర్కొన్న ఖడ్గానికి ధు అల్-ఫికర్ అని పేరు పెట్టారు. ఈ ఖడ్గం బదర్ యుద్ధంలో చంపబడిన విగ్రహారాధకుడు 'ఆస్ బిన్ మునబ్బే లేదా మునబ్బే బిన్ హజ్జాజ్‌కి చెందినది. కొన్ని కథనాల ప్రకారం, ఈ ఖడ్గం అబూ జహల్‌కు చెందినది అని గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఖడ్గానికి ధు అల్-ఫికర్ అనిపేరు పెట్టారు. ఈ ఖడ్గానికి ధు అల్-ఫికర్ అని పేరు పెట్టడానికి కారణం అది రంపం లేదా దానిపై గీతలు చెక్కబడి ఉండటం అని చెప్పబడింది. (ఇబ్న్ సాద్, అత్-తబాకత్-ఉల్-కుబ్రా, సంపుటి 1, పుట 377, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ 2012,) దైరా మఆరిఫ్ ఇస్లామియా ఉర్దూ సంపుటి 10, పేజి . 46, లాహౌర్) ( అల్-సిరత్ అల్-హలబియా, సంపుటి. 2, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 2002, పేజి 254)

ఈ ఖడ్గానికి సంబంధించి ఇలా పేర్కొనడం జరిగింది. ఆ ఖడ్గము ఎల్లప్పుడూ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆధీనంలో ఉండేది. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఖడ్గాన్ని ఇతర యుద్ధాలలో కూడ తన వద్దనే ఉంచుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఈ ఖడ్గం అబ్బాసి ఖలీఫాలకు వారసత్వంగా వెళ్ళింది. (ముహమ్మద్ అల్-జుర్కానీ, షర్హ్ అల్-జుర్కానీ, సంపుటి 5, బీరూట్, లెబనాన్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 1996, పేజీలు. 85-87)

అదేవిధంగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధంలో పొందిన అబూ జహల్ ఒంటె కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దనే ఉండేది. కాని హుదైబియా ఒప్పందం సమయంలో హుజూర్ (స) దానిని బలి ఇచ్చారు. ఇందుకు సంబంధించి ఒక కథనము కూడ ఇలా గలదు. ఈ ఒంటె హుదైబియాలో మేస్తూ అక్కడి నుంచి పారిపోయి మక్కాలోని అబూ జహల్ ఇంటికి చేరుకుంది. హ్రజత్ అమర్ బిన్ అనమహ్ అన్సారీ రజి ఒంటెను అనుసరించి మక్కా చేరుకున్నారు. అయినప్పటికీ, మక్కాలోని కొంతమంది మోసపూరిత వ్యక్తులు ఒంటెను తిరిగి ఇవ్వడానికి నిరాకరించారు. హుదైబియా ఒప్పందం సమయంలో ఖురైష్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుహైల్ బిన్ అమర్, ఒంటెను తిరిగి ఇవ్వమని వారికి సూచించాడు, చివరికి వారు తిరిగి ఇచ్చారు. ఈ ఒంటెకు బదులుగా వంద ఒంటెలను సమర్పించమని ఆ ప్రజలకు చెప్పాడు. ముస్లింలు ఈ ప్రతిపాదనను అంగీకరిస్తే, వారు ఒంటెను ఉంచుకోవచ్చు, లేకుంటే, వారు ఒంటెను తిరిగి ఇవ్వవలసి ఉంటుంది. అని చెప్పారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఈ ఒంటెను బలి కోసం నియమించకపోతే, హుజూర్ (స) దానిని తిరిగి ఇచ్చేవారు. కాని ఈ ఒంటె ఇప్పుడు బలి కోసం నియమించబడింది కావున ఈ ఒంటెను ముస్లింల తరపున బలి ఇచ్చారు. (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ ఫి సిరత్ ఖైర్ అల్-'ఇబాద్, వాల్యూం. 5, బీరుట్, లెబనాన్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 1993, పేజి. 57బీ సుబుల్ అల్-హుదా ఉర్దూ అనువాదం , సం. 5, లాహౌర్, పాకిస్తాన్, జావియా పబ్లిషర్స్, 1993, 82-83బీ అల్లామా హలాబి, ఘుజావత్ అల్-నబీ ఉర్దూ అనువాదం, పేజీ 429)

యుద్ధ సంపద పంపిణీ సమయంలో, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధంలో అమరులైన వారివారసులకు వారి భాగాన్ని అందించారు. మరియు మదీనాలోని హుజూర్ (స) యొక్క ప్రతినిధులుగా నియమించబడిన వారికి మరియు వివిధ పనులు అప్పగించబడిన సహచరులకు కూడా పంచిపెట్టారు. బదర్ యుద్ధంలో భాగస్వామ్యానికి కూడా కొంత వాటా ఇవ్వబడింది. (అల్లామా హలాబీ, ఘజ్వాత్ అల్-నబీ ఉర్దూ అనువాదం పేజీలు 143-144)

ఈ యుద్ధ ఖైదీల నుండి తీసుకున్న పరిహారానికి సంబంధించి మరియు ఈ విషయంలో సహచరుల నుండి సేకరించిన న్యాయ సలహాలను గూర్చి కొన్ని వివరాలు ఇలా ఉన్నాయి. బదర్ యుద్ధంలో ఖైదీల నుండి పరిహారాన్ని తీసుకున్న తర్వాతనే వారిని విడుదల చేశారు. పరిహారంగా 1,000 దిర్హామ్‌లు మరియు 4,000 దిర్హామ్‌ల మధ్య నిర్ణయించారు. అయితే ఇంత మొత్తం చెల్లించలేని వారు మదీనాలోని పిల్లలకు చదవడం, రాయడం నేర్పించాలనే షరతుపై విడుదల చేయవచ్చని చెప్పారు. అలాగే, కొంతమంది ఖైదీలు ఎలాంటి పరిహారం చెల్లించాల్సిన అవసరం లేకుండా లేదా చాలా తక్కువ మొత్తంలో పరిహారం తీసుకొని విడుదల చేయబడ్డారు. (హ్రజత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి, సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పేజి 368-369)

ఇందుకు సంబంధించి వివిధ కథనాలు ఉన్నాయి మరియు వీటిలో కొన్ని అనేక రకాల సందేహాలను సృష్టిస్తున్నాయి. అయితే, హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి వీటికి సరైన వివరణను అందించారు. అయితే, నేను ముందుగా అన్ని వివరాలను ప్రస్తావిస్తాను. బదర్ ఖైదీల నుండి తీసుకున్న పరిహారపు చెల్లింపుకు సంబంధించి చరిత్ర పుస్తకాలలోని వివిధ కథనాలు మరియు హదీసు పుస్తకాలలో కనిపించేవి కూడా కలగలిసి గందరగోళంగా మారాయి.

అసలు విషయమేమిటంటే, బదర్ ఖైదీల నుండి పరిహారం తీసుకోవాలని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకున్న నిర్ణయం పూర్తిగా దైవ సంకల్పానికి అనుగుణంగా ఉంది. ఈ విషయాన్ని గూర్చి హ్రజత్ ఉమర్ రజి గారి ప్రస్తావనలో నేను ఇంతకు ముందు ప్రస్తావించాను. అయితే, వాటిని కూడా ఇక్కడ ప్రస్తావించడం ముఖ్యం. బదర్ యుద్ధంలో ముస్లింలు శత్రువులను యుద్ధ ఖైదీలుగా పట్టుకున్నప్పుడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలలైహి వసల్లం హ్రజత్ అబూ బకర్ రజి మరియు హ్రజత్ ఉమర్ రజిలను ఖైదీలను గురించి అభిప్రాయాన్ని అడిగారని హ్రజత్ ఇబ్న్ అబ్బాస్ రజి వివరించారు. అందుకు హ్రజత్ అబూ బకర్ రజి ఇలా సలహానిచ్చారు, "ఓ అల్లాహ్ ప్రవక్త(స)! వారు మా బంధువులు మరియు పిన్నాన్న కుమారులు. మీరు వారి నుండి పరిహారం తీసుకోవాలని నా అభిప్రాయం. ఈ విషయం అవిశ్వాసుల కంటే మనల్ని మరింత బలపరిచే సాధనంగా ఉంటుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని ఇస్లాం వైపు నడిపించే అవకాశం కూడ ఉండవచ్చును. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఓ ఇబ్న్ ఖత్తాబ్! నీ అభిప్రాయం ఏమిటి?" ( హ్రజత్ ఉమర్ రజిను అడిగాడు.) హ్రజత్ ఉమర్ రజి ఇలా విన్నవించుకున్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! నా అభిప్రాయం అబూ బకర్ రజి కంటే భిన్నమైనది. నిజానికి మీరు వారిని మాకు అప్పగించాలని నా అభిప్రాయం. మేము వారి మెడపై కొట్టి చంపుతాము. అకీల్‌ను అలీ రజికి అప్పగించండి, తద్వారా వారు అతని మెడపై కొట్టి చంపేస్తాడు. మరియు అలాంటి వ్యక్తిని నాకు అప్పగించండి (వారు పేర్కొన్న వ్యక్తి అతని బంధువు), అప్పుడు నేను అతని మెడపై కొట్టి చంపుతాను, ఎందుకంటే వీరు అవిశ్వాసుల నాయకులు మరియు ప్రముఖులు. హ్రజత్ ఉమర్ రజి ఇలా అన్నారు, 'దైవ 'ప్రవక్త (స) హ్రజత్ అబూబకర్ రజి గారి అభిప్రాయాన్ని స్వీకరించారు కాని నా అభిప్రాయాన్ని స్వీకరించలేదు. మరల హ్రజత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. మరుసటి రోజు నేను వచ్చి చూసాను, ప్రవక్త (స) మరియు అబూ బకర్ రజి ఇద్దరూ ఏడుస్తూ కూర్చున్నారు. నేను అడిగాను, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు మరియు మీ సహచరుడు ఏడవడానికి కారణం ఏమిటి? కారణం చెప్పండి, ఎందుకంటే నాకు కూడ ఏడుపు వచ్చినచో నేను కూడ ఏడుస్తాను, లేకపోతే, కనీసం నా రూపాన్ని నేను ఏడుస్తున్నట్లు కనిపించేలా చేస్తాను. అని అన్నాను. ' అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు. నేను పరిహారం తీసుకోవాలని మీ సహచరుల సూచించిన విషయంను గురించి నాకు

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

చూపబడింది. ఇది నాకు ఆ చెట్టు కంటే దగ్గరగా చూపించబడింది' (అంటే, హుజూర్ (స) సమీపంలో ఉన్న చెట్టును సూచిస్తుంది). తదనంతరం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ క్రింది సూక్తిని అవతరించాడు: మా కాన లి నబియ్యిన్ అన్ యకూన లహూ అస్‌రా హత్తా యుస్‌ఖిన ఫిల్ అర్‌జి (అన్‌ఫాల్: 68) అనగా రక్తపాతం ప్రవహించు నంత యుద్ధం జరుగకుండా ఖైదీలను బంధించడం ఒక ప్రవక్తకు సరికాదు. ఆ తరువాత మరో రెండు సూక్తుల తరువాత ఈ సూక్తి గలదు. ఫకులూ మిమ్మా ఘనిమ్‌తుం హలాలన్ తయ్యిబన్ (అన్‌ఫాల్ 70) అనగా మీ లభించిన యుద్ధ సంపదలో నుండి చట్టబద్ధమైన, పవిత్రమైన వాటిని భుజించండి. కావున అల్లాహ్ తాలా వారి కోసం యుద్ధ సంపదకు అనుమతినిచ్చాడు. ఇది సహి ముస్లింకు చెందిన కథనము. (సహి ముస్లిం కితాబుల్ జిహాద్, బాబుఎ ఇమ్‌దాది బిల్ మలాయికతి ఫి ఘజ్వతి బదర్ వ అబాహతు ఘనాయిమ్ హదీస్ 4588)

ఈ కథనంలో, ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హ్రజత్ అబూ బకర్ రజి ఏడుస్తున్నట్లు తెలిపే ప్రారంభ పదాలు మరియు తదుపరి అవతరించిన వచనాలు ఈ మొత్తం కథనాన్ని అస్పష్టంగా మారుస్తున్నాయి మరియు విషయం అస్పష్టంగా ఉంది. అయితే, ఈ కథనం సరైనదని భావించిన మెజారిటీ చరిత్రకారులు, జీవిత చరిత్రకారులు మరియు ఖురాన్ వ్యాఖ్యాతలు బదర్ బందీలను పరిహారం తీసుకున్న తర్వాత విడుదల చేయాలనే సూచనపై సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అసంతృప్తిని వ్యక్తం చేసాడని మరియు బదులుగా హ్రజత్ ఉమర్ రజి అభిప్రాయాన్ని అంగీకరించాడు అని పేర్కొన్నారు. కాని హ్రజత్ ఉమర్ రజి జీవితం మరియు పాత్ర గురించి వ్రాసిన వారు, సాధారణంగా హ్రజత్ ఉమర్ రజి యొక్క అభిప్రాయాలకు అనుగుణంగా వెల్లడి చేయబడిన ఖురాన్ ఆదేశాల గురించి ఒక అధ్యాయాన్ని వ్రాస్తారు. అందులో కూడ బదర్ బందీలకు సంబంధించి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హ్రజత్ ఉమర్ అభిప్రాయాన్ని సమర్థించాడని అందులో ప్రస్తావించబడింది. కానీ ఈ విషయం అస్పష్టంగా మరియు అర్థం చేసుకోలేని విధముగా ఉన్నది. వాస్తవానికి, ఖురాన్ విశ్లేషకులకు మరియు జీవిత చరిత్ర రచయితలు ఈ కథనాన్ని అర్థం చేసుకోవడంలో తప్పు చేసినట్లు అనిపిస్తుంది. మొత్తానికి హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి గారి వివరణ ఇంకా ప్రచురించని తఫ్సీర్ నోట్స్‌లో ఈ విధముగా ఉంది, ఇది కొంత వెలుగునిస్తుంది మరియు జీవిత చరిత్ర రచయితలు మరియు వ్యాఖ్యాతల కథనాలను ఖండిస్తుంది. హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇచ్చిన వివరణ సరైన వివరణ. కొంతమంది వ్యాఖ్యాతలు అనవసరంగా హ్రజత్ ఉమర్ రజి స్థాయిని పెంచడానికి ఈ కథనాన్ని సృష్టించినట్లు లేదా వారు ఈ కథనాన్ని అర్థం చేసుకోవడంలో పొరపాటు పడినట్లుగా తెలుస్తోంది. అయినప్పటికీ, సూరహ్ అల్-అన్ఫాల్ యొక్క 68వ సూక్తిని వివరిస్తూ, హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "ఇస్లాం ఆవిర్భావానికి ముందు, అరేబియాలో ఒక ఆచారం ఉండేది, విచారించదగిన విషయమేమనగా, ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో ఈ ఆచారం నేటికీ ప్రబలంగా ఉంది, యుద్ధం జరగకపోయినా, ప్రజలను బందీలుగా మరియు బానిసలుగా పట్టుకుంటున్నారు. (అంటే, హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ గమనికను వ్రాసిన సమయం). ఈ సూక్తి ఈ అసహ్యకరమైన ఆచారాన్ని రద్దు చేస్తుంది మరియు సాధారణ మాటలలో ఒక వ్యక్తిని ప్రత్యర్థికి వ్యతిరేకంగా యుద్ధం ప్రారంభించిన తర్వాత మాత్రమే బందీగా తీసుకోవచ్చని ఆదేశించింది. యుద్ధం జరగకపోతే, ఒకరిని బందీగా చేయడం చట్టవిరుద్ధం. ఈ సూక్తి తీవ్రంగా తప్పుగా అన్వయించబడింది. హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇంకా ఇలా పేర్కొన్నారు. "బదర్ యుద్ధం తరువాత, ముస్లింలు కొంతమంది మక్కా వాసులను ఖైదీలుగా పట్టుకున్నారు. ఈ క్రమంలో ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఏమి చేయాలి? అని సహచరుల నుండి సలహా కోరారు. హ్రజత్ ఉమర్ రజి వారిని చంపివేయాలని అభిప్రాయపడ్డారు, కాని హ్రజత్ అబూబకర్ రజి మాత్రం పరిహారం తీసుకొని వారిని విడుదల చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అబూ బకర్ రజి సలహాకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ క్రమంలో సూరా అల్-అన్‌ఫాల్‌లోని 68వ వచనం అవతరించింది. ఇందులో దైవ ప్రవక్తలు రక్తపాతం ప్రవహించు విధముగా యుద్ధం చేయకుండా బందీలను పట్టుకోవడం చట్టబద్ధం కాదని పేర్కొనబడింది. మొత్తానికి హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "ఈ సంఘటనలో, హ్రజత్ అబూ బకర్ రజి యొక్క అభిప్రాయం హ్రజత్ ఉమర్ రజి యొక్క అభిప్రాయానికి భిన్నంగా ఉంది మరియు ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అబూ బకర్ అభిప్రాయానికి మొగ్గు చూపారు మరియు పరిహారం తీసుకున్న తర్వాత బందీలను విడుదల చేశారు. అయితే, ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పని పట్ల సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అసంతృప్తి చెందాడని ఈ సూక్తి అవతరణ సూచిస్తోందని వ్యాఖ్యాతలు ఆరోపించారు. ఈ కథనంను హ్రజత్ ఉమర్ రజి అభిప్రాయానికి విశ్వసనీయతను అందించడానికి మాత్రమే సృష్టించబడింది, కాని ఈ కథనము ద్వారా ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి తగ్గిపోతుంది. మొత్తానికి వాఖ్యాతలు మాత్రం ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయాన్ని అల్లాహ్ అయిష్టపడినట్లుగా, ఖైదీల నుండి పరిహారం తీసుకోకుండా వారిని హతమార్చవలసి ఉండవలసింది అని చెబుతున్నారు. ఇది తిబ్రికి చెందిన విశ్లేషణ.

హ్రజత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "అయితే, ఆ వివరణ తప్పు. మొదటిది, ఆ సమయం వరకు, ఖైదీలను పరిహారం తీసుకోని విడుదల చేయకూడదని ఎలాంటి దైవ ఆదేశం వెలువడలేదు. కావున పరిహారం తీసుకొని విడుదల చేయడం వలన ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి ఆరోపణ వర్తించదు. రెండవ విషయం ఏమిటనగా, గతంలో ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నఖ్లా ప్రాంతంలో పట్టుబడిన ఖైదీలను కూడ పరిహారం తీసుకొని విడిచిపెట్టారు. అల్లాహ్ తాలా హుజూర్ (స) గారి ఆ పనిని అయిష్ట పడినట్లు ఎలాంటి ఆదేశం అవతరించలేదు. మూడవ విషయం ఏమిటనగా రెండు సూక్తులు ముందుకు వెళ్ళినచో అల్లాహ్ తాలా స్వయముగా యుద్ధ సంపదగా లభించిన దానిలో నుండి పవిత్రమైన మరియు పరిశుభ్రమైన వాటిని భుజించమని ఆదేశించాడు. అలాంటప్పుడు పరిహారం తీసుకోని ఖైదీలను విడిచి పెట్టడం వలన, అలా వచ్చిన నగదును పవిత్రమైన, ధర్మబద్ధమైన వాటిగా స్వీకరించడాన్ని అల్లాహ్ ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అయిష్టపడినాడు అని ఏ ఒక్కరికి కూడ ఆలోచన కలుగదు. అందుకే ఆ విశ్లేషణ తప్పు. సరైన విశ్లేషణ ఏమిటనగా ఈ సూక్తిలో ఒక విధానంను సూచించడం జరిగింది. భీకరయుద్ధం జరిగినప్పుడే, శత్రువులను పోరాడి ఓడించినప్పుడు మాత్రమే శత్రువులను ఖైదీలుగా బంధించవలెను.

(హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి (ప్రచురితం కాని ) శిక్షణ పాఠం, అన్ఫాల్ రిజిష్టర్ సంఖ్య 36, పుట 968-969)

పరిహారం తీసుకోకూడదన్న హ్రజత్ ఉమర్ రజి అభిప్రాయం మరియు దీని మధ్య ఎలాంటి సంబంధం లేదు. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి అభిప్రాయంకు అనుగుణముగానే ఖుర్ఆన్ విశ్లేషకులైన అల్లామా ఇమాం రాజి రహ్మ మరియు ప్రముఖ జీవిత చరిత్ర రచయిత అల్లామా షుబ్లీ నూఅమాని అభిప్రాయాలు కూడ గలవు. (తఫ్సీరే కబీర్ అల్లామా ఇమాం రాజి సంపుటి 8, భాగం 15, పుట 158, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004) ( సీరతున్నబియ్యీ సల్లల్లాహు అలైహి వసల్లం షుబ్లీ నూఅమాని సంపుటి 1, పుట 194, ప్రచురణ ఆర్ జెడ్ పబ్లిషర్జ్, లాహోర్ 1408)

హ్రజత్ మీర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు కూడ ఈ విషయాన్ని గూర్చి ఇలా వ్రాశారు: "ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వ సల్లం మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, ఖైదీలను ఏమి చేయాలి అని సలహా కోరారు. సాధారణంగా, ఖైదీలను ఉరితీయడం లేదా వారిని శాశ్వత బానిసలుగా చేయడం అరేబియాలో ఆచారం. కాని ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైఖరి అటువంటి కఠినమైన చర్యలకు విముఖంగా ఉంది. అంతేకాకుండా, ఈ విషయంలో దైవిక ఆదేశాలు కూడా ఇంకా వెల్లడి కాలేదు. హ్రజత్ అబూ బకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. 'నా అభిప్రాయం ప్రకారం, వారిని పరిహారం తీసుకొని విడుదల చేయాలి ఎందుకంటే, వారు సోదరులు మరియు బంధువులు. ఎవరికి తెలుసు, రేపు, ఇస్లాం మతం యొక్క భక్తులు ఈ వ్యక్తుల నుండి పుట్టవచ్చును. అయితే, హ్రజత్ ఉమర్ రజి ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ, 'మతం విషయంలో బంధుత్వానికి సంబంధించిన పరిగణన ఉండకూడదు. ఈ వ్యక్తులు వారి చర్యల కారణంగా ఉరిశిక్షకు అర్హులు అవుతారు. కావున వారందరికీ ఉరిశిక్ష వేయాలని నా అభిప్రాయం అని తెలుపారు. వాస్తవానికి, ముస్లింలు వారి స్వంత బంధువులను వారి చేతులతో ఉరితీయవలసి వస్తుంది. కావున ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సహజమైన దయ గుణం వలన హ్రజత్ అబూ బకర్ రజి చేసిన ప్రతిపాదనను ఆమోదించారు. ఆ విధంగా హుజూర్ (స) ఉరిశిక్షకు వ్యతిరేకంగా ఒక ఉత్తర్వు జారీ చేశారు. అనగా పరిహారం చెల్లించు వారు పరిహారం చెల్లించి తమ వారిని విడిపించుకోవాలి. ఆ తరువాత ఈ ఆచరణకు అనుగుణముగానే దైవాదేశం అవతరించింది. పరిహారం తీసుకోవాలనే దేవుని ఆదేశం అవతరించింది. కావున హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి పేర్కొన్నట్లుగా ఒక హదీస్ ను ఆధారం చేసుకొని

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా ఏడ్చారు అని పేర్కొనడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. మొత్తానికి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు. " కావున ప్రతి ఖైదిని వారి వారి స్థోమతకు అనుగుణంగా వెయ్యి నుండి నాలుగు వేల దిర్హముల పరిహారంను తీసుకోని ఖైదీలందరిని విడుదల చేయడం జరిగింది. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జాబషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 367–368 ) మిగిలిన అంశాలు తరువాత ప్రస్తావించెదను.

జుమా నమాజ్‌ల తర్వాత, నేను రెండు పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలు చదువిస్తాను. మొదటి ప్రస్తావన రాణా అబ్దుల్ హమీద్ ఖాన్ సాహిబ్ ఖత్తారిది. వీరు మిషనరీగా మరియు నాయబ్ నాజిమ్ మాల్ వక్ఫ్–ఎ–జాదిద్, పాకిస్తాన్‌గా పనిచేస్తున్నారు. 70 ఏళ్ల వయసులో ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలాహి రాజీవూన్.

అల్లా దయతో, వారు మూసీ. వాని తండ్రి పేరు చౌదరి అబ్దుల్ లతీఫ్ ఖాన్ సాహిబ్ ఖత్గారి మరియు వారి తల్లి పేరు అమతుల్ లతీఫ్ సాహిబా. వారి తండ్రి కూడా జీవిత సమర్పితులుమరియు జమాత్‌కు సేవ చేసేవారు. అహ్మదీయత్ వారి తాత, హజ్రత్ చౌదరి అబ్దుల్ మనన్ ఖాన్ సాహిబ్ ఖత్గరిహ్ రజి మరియు తాత వాళ్ళ అన్నయ్య, హజ్రత్ చౌదరి అబ్దుస్ సలామ్ ఖాన్ సాహిబ్ ఖత్గర్హిరా ద్వారా చేరింది. డిసెంబరు 1903లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చేతుల్లో బైఅత్ చేసే ఘనత వారిద్దరికీ దక్కింది. అబ్దుల్ హమీద్ ఖాన్ సాహిబ్ ఖత్గర్హి అధికారికంగా మే 1979లో మిషనరీగా తన సేవలను ప్రారంభించారు. వారికి పాకిస్థాన్‌లోని వివిధ ప్రదేశాలలో సేవ చేసే అవకాశం లభించింది. మరియు విదేశాలలో. వకాలాత్–ఎ–తబ్షీర్ ఆధ్వర్యంలో, వారు ఆగస్టు 1985 నుండి డిసెంబర్ 1986 వరకు ఉగాండాలో పనిచేశారు తరువాత, వక్ఫ్–ఎ–జాదిద్ పథకం కింద, వారు మిషనరీగా వివిధ ప్రదేశాలలో సేవ చేసే అవకాశం పొందారు. 1993లో, వారు వక్ఫ్–ఎ–జాదిద్ లో నాయబ్ నజీమ్ మాల్‌గా నియమించబడ్డారు. అలా వారు మరణించే వరకు ఈ పదవిలో కొనసాగారు 44 ఏళ్లపాటు జమాత్‌కు సేవ చేసే అవకాశం లభించింది. సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి ఒక కొడుకు మరియు కుమార్తెను అనుగ్రహించాడు. అతని కుమారుడు డాక్టర్ అబ్దుల్ రౌఫ్ ఖాన్ సాహిబ్, ప్రస్తుతం డెన్మార్క్‌లో సదర్ మజ్లిస్ ఖుద్దాం–ఉల్–అహ్మదీయాగా పనిచేస్తున్నారు.

వారి కుమారుడు, డాక్టర్ రౌఫ్ ఖాన్ ఇలా చెప్పారు, "మా తండ్రి ఎల్లప్పుడూ తన అంకితభావ ప్రమాణానికి విధేయుడిగా ఉండేవారు. వారు ఉగాండాలో కొద్దికాలం మాత్రమే గడిపాడు, ఎందుకంటే ఆ సమయంలో, అక్కడి తిరుగుబాటుదారులు ప్రభుత్వాన్ని పడగొట్టారు మరియు విదేశీయులను ఆ దేశం నుండి బహిష్కరించారు. అయితే, ఉగాండాలో ఉన్నప్పుడు, మిషనరీ ఇన్‌చార్జి మహమూద్ బిటి సాహిబ్, మా తండ్రికి పవిత్ర ఖురాన్ ఇచ్చి, తబ్లీగ్ ప్రయోజనం కోసం కంపాలాకు పంపారు. ఆ సమయంలో, ఆ ప్రాంతంలో అంతర్యుద్ధం ప్రారంభమైంది మరియు ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు వెళ్లవలసి వచ్చింది. ఇల్లు మారుతున్నప్పుడు, మా నాన్న అనారోగ్యం పాలయ్యారు. సమీపంలో ఆసుపత్రి లేకపోవడం, ఎటువంటి వైద్య సహాయం అందుబాటులో లేకపోవడంతో, ప్రజలు మా నాన్నను ఒక గదిలో వదిలి వెళ్లిపోయారు. ఈ ప్రాంతాన్ని తిరుగుబాటుదారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో వారు మొత్తం ప్రాంతాన్ని వెతకడం ప్రారంభించారు. ఆ సమయంలో, ఒక తిరుగుబాటుదారుడు వారి గదికి వెళ్ళాడు. ఆ సమయంలో వారు పడుకున్నారు. కావున మా నాన్న చనిపోయాడని భావించి అతడు మా నాన్నను విడిచిపెట్టాడు. సరిగ్గా కిటికీకింద పడి ఉన్నానని, బుల్లెట్లు కిటికీలోంచి లోపలికి వచ్చి ఎదురుగా ఉన్న గోడకు తగిలాయని నాన్న చెప్పేవారు. కొంత కాలం తరువాత, పరిస్థితి కొద్దిగా మెరుగుపడినప్పుడు, మా నాన్న ఒకరిని సంప్రదించగా, వారు సురక్షితమైన ప్రదేశానికి తరలించారు. ఈ విధంగా సర్వశక్తిమంతుడైన అల్లా మా నాన్నను రక్షించాడు.

మా నాన్నకు ఖిలాఫత్ పట్ల చాలా గాఢమైన ప్రేమ మరియు ఆప్యాయత ఉన్నాయి. వారు చాలా సాదాసీదాగా, స్నేహశీలియైనవారిగా ఉండేవారు. ఆనాటి ఖలీఫా చేసిన ఉపన్యాసాల్లో ఏది చెప్పినా వినడానికి వారు ఎప్పుడూ సిద్ధముగా ఉండేవారు. వారు విశ్లేషణలు చేసేవారు కాదు. ఎవరైనా వివిధ అర్థాలను మరియు ఉద్దేశాలను చేసుకోవడానికి ప్రయత్నించినట్లయితే, వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేసేవారు. పదవి దారులు మరియు మిషనరీల పట్ల కూడా ఎంతో గౌరవం చూపించేవారు. వారి కొడుకు, ఇలా తెలిపారు. నేను కూడ అలాగే పని చేయాలని నాకు సూచించేవారు. నేను అత్ఫాల్–ఉల్–అహ్మదీయా సంస్థలో సభ్యుడిగా ఉన్నప్పుడు, వారు ఒకసారి నాతో ఇలా అన్నారు, 'మీరు ఏవరైనా ఒక పదవిదారునితో లేదా ముంతాజిమ్‌తో ఏకీభవించకూడదనుకుంటే (అతను అంగీకరించక తప్పదు ఎవరైనా) అప్పుడు మీరు మీ కార్యాలయాన్ని వదిలివేయాలి. జమాఅత్ మరియు ఖిలాఫత్ సంస్థ కలిసి ఉన్నాయి. కావున మీరు ఒకరి మాట వింటాము, మరొకరి మాట వినం అని అనకూడదు.

ఇతరులకు సహాయం చేయడం మరియు తగిన సమయంలో వారిని సంస్కరించడం వారి ముఖ్యమైన లక్షణాలలో ఒకటి. ఈ మేరకు వారు ఎవరికైనా మార్గనిర్దేశం చేయాలనుకున్నప్పుడు మరొకరు కలత చెందితే, వారు వారిని గురించి చింతించేవారు కాదు. వారిని సంస్కరించడంలో వారు విజయవంతమైతే, వారు వారిని అభినందించేవారు. "నా పని కేవలం సంస్కరించడమే" అని చెప్పేవారు. తేలికగా జీవించగలిగే చాలా అవకాశాలు వచ్చాయని, కానీ వారు ఎల్లప్పుడూ తన జీవిత అంకిత బాధ్యతకు ప్రాధాన్యత ఇచ్చారని అతను వ్రాసాడు. మరల వారు ఇలా వ్రాసారు. "వారి చివరి రోజుల్లో కూడా, వారిని నాతో కలిసి డెన్మార్క్‌లో నివసించడానికి రమ్మని మా నాన్నకు చెప్పాను. ఈ విషయం వారిని బాగ కలవరపెట్టింది. వారు ఇలా అన్నారు, 'నేను కొన్ని సంవత్సరాల కోసం నన్ను నేను అంకితం చేసుకోలేదు, నా జీవితం మొత్తాన్ని నేను అంకితం చేశాను, నాకు ఉన్నదంతా నా జీవిత సమర్పనతో ముడిపడి ఉంది.

వారి కుమార్తె, హఫీజా హసన్ ఆరా ఇలా తెలిపారు "నా తండ్రి చాలా ఉదార స్వభావం, దయ, అతిథి సత్కారాలు మరియు దైవభీతి వంటి ప్రత్యేకతలను కల్గి యుండేవారు. వారు దుఆల ఒక ఖజాన. వారి గొప్ప లక్షణాలలో ఒకటి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై వారు పూర్తి విశ్వాసంను కల్గి యుండడం మరియు నమ్మకం పెంచుకోవడం. మరొక గొప్ప లక్షణం ఖిలాఫత్ పట్ల వారికి ఉన్న ప్రేమ. వారు ఇతర సంబంధాల కంటే ఖిలాఫత్ పట్ల ప్రత్యేకమైన ప్రేమను కలిగి ఉండేవారు. వారి ఆలోచనలు, వారి సంభాషణల ప్రారంభం మరియు ముగింపులు ఖిలాఫత్ చుట్టూ కేంద్రీకృతమైఉండేవి. వర్తమాన ఖలీఫాను ప్రేమించడం వారి ప్రత్యేకత. వారు అప్పుడప్పుడు యూకేని సందర్శించడానికి వచ్చినప్పుడు, కొన్నిసార్లు నేను భావోద్వేగానికి లోనైనప్పుడు మరియు దానిని వ్యక్తపరిచినప్పుడు, వారు నాతో ఇలా అనేవారు 'ఈ జీవితంలోని అన్ని సంబంధాలు తాత్కాలికమైనవి. మీరు ఎల్లప్పుడూ దేవునితో మీ సంబంధాన్ని బలంగా ఉంచుకోవాలి. అన్ని ఇతర సంబంధాలు ముగుస్తాయి, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన దేవుడు మాత్రమే మిగిలి ఉంటాడు, అతడే మిమ్మల్ని ఎప్పటికీ ఒంటరిగా వదిలిపెట్టడు.' ఆ తరువాత మరల వారు ఇలా అన్నారు. 'ఎల్లప్పుడూ ఖిలాఫత్‌తో బలమైన సంబంధాన్ని కొనసాగించండి.' వారు ఎల్లప్పుడు సాధారణముగా ఉండేవారు. నేను ఒక జీవిత సమర్పితుడిని, నా జీవితం మొత్తం సమర్పించబడింది . అని వారు పదే పదే గుర్తుచేసేవారు. వారు తమ చివరి క్షణాల వరకు తమ అంకిత భావాన్ని నెరవేర్చాలనే కోరికను వ్యక్తం చేసేవారు.

హఫీజ్ ఖలీద్ ఇఫ్తికార్ సాహిబ్, నజీమ్ మాల్ వక్ఫ్–ఎ–జాదిద్ ఇలా వ్రాశారు, "అబ్దుల్ హమీద్ ఖాన్ సాహిబ్‌తో సుమారు 20 సంవత్సరాలు పనిచేసే అవకాశం నాకు లభించింది. వారు ఎల్లప్పుడూ నిజమైన జీవిత సమర్పితునిగా ఉండే ప్రమాణాన్ని నిలబెట్టేవారు" మరల ఇలా అన్నారు, "వయస్సు మరియు అనుభవం పరంగా, వారు నా కంటే సీనియర్, కానీ వారు ఎల్లప్పుడూ ఖిలాఫత్ మరియు జమాత్ యొక్క సంస్థాగత నిర్మాణానికి విధేయత చూపడం వల్ల వారు తన సీనియారిటీని ఎప్పుడూ వ్యక్తపరచలేదు." వారు వీరి నాయబ్‌గా పని చేసేవారు. మరల వారు ఇలా తెలిపారు. "వారు నాతో చాలా నిస్వార్థంగా పనిచేశారు. వారు నిస్వార్థముగా, స్వచ్ఛతతోపని చేసేవారు. నచ్చ జెప్పే మరియు చందాలను చెల్లించు వారి విధానం అద్భుతముగా ఉండేది. వారు కొత్త కార్మికులు, మిషనరీలు మరియు ముఅల్లిమీన్‌లకు గొప్ప జ్ఞానంతో ఎలా పని చేయాలో నేర్పించేవారు. తనకు అప్పగించిన విధులను పూర్తి విధేయతతో పూర్తి చేసేవారు. వారు ఎల్లప్పుడూ అద్భుతమైన సలహా ఇస్తారు. వారు నిశ్శబ్దంగా మరియు నిస్వార్థంగా సేవ చేసినప్పటికీ, వక్ఫ్–ఎ–జాదిద్ 30 సంవత్సరాలకు పైగా వారి సేవల నుండి ప్రయోజనం పొందింది. వారి చివరి కొన్ని సంవత్సరాలలో, వారు అప్పుడప్పుడు అనారోగ్యానికి గురి అయ్యేవారు. వారి పిల్లలు విదేశాలలో నివసిస్తున్నారు. బహుశా వారిని వెళ్లి వారి పిల్లలలో ఒకరితో కలిసి జీవించమని ఎవరైనా వారికి సలహా ఇస్తే, వారు చాలా భావోద్వేగానికి లోనయ్యేవారు. మరియు 'నేను నా జీవితాన్ని అంకితం చేశాను మరియు నేను చివరి వరకు సేవ చేస్తాను' అని ప్రతిస్పందించేవారు.

.సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ఈ అవకాశాన్ని కల్పించాడు. కావున వారు తన చివరి క్షణాల వరకు ఈ ప్రతిజ్ఞను నెరవేర్చ గలిగారు.

నిజామత్ మాల్‌లోని ఒక మిషనరీ, ముబాషర్ అహ్మద్ సాహిబ్ ఇలా తెలిపారు. , "2013లో, నేను వక్ఫ్-ఎ-జాదిద్‌లోని మాల్ విభాగంలో నియమించబడ్డాను. అబ్దుల్ హమీద్ ఖాన్ సాహిబ్ నాకు రెండు ప్రాథమిక సలహాలు ఇచ్చారు మరియు వాటిని నా నోట్‌బుక్‌లో వ్రాయమని చెప్పారు. మొదటిది అన్ని శుభాలకూ మూలం ఖిలాఫత్‌యే. మీరు ప్రతి సందర్భంలోనూ మరియు అన్ని పరిస్థితుల్లోనూ ఖిలాఫత్‌కు విధేయులుగా ఉండాలి. రెండవది ఏమిటంటే, మీరు మీ పనిని చేయడంలో సోమరితనం చేస్తే, దానిని విస్మరించవచ్చు, కాని అబద్ధం మరియు తప్పులు మాత్రం క్షమించబడవు. కావున ఎప్పుడూ అబద్ధం చెప్పకండి ఈ రెండు సూత్రాలను నేను పాటించాలి అని చెప్పారు. మరియు మనలో ప్రతి ఒక్కరికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై ఇప్పటికే విశ్వాసం మరియు నమ్మకం ఉన్నందున, ఎల్లప్పుడూ ఆయననే సహాయం అడగండి మరియు ఆయననే ప్రార్థించండి. " మరల వారు ఇలా తెలిపారు, "నేను వారితో పాటు చాలా పర్యటనలకు వెళ్లాను ఇతరులకు విజ్ఞప్తి చేస్తున్నప్పుడు, వక్ఫ్-ఎ-జాదిద్ యొక్క ప్రాముఖ్యతను ప్రతి వ్యక్తికి తెలియజేయాలని, త్యాగాలు చేయడంలో వారు వెనకడుగు వేయకుండ చూడాలని వారు ఎల్లప్పుడూ నొక్కి చెబుతారు. కేవలం డబ్బు అడగవద్దు అని బదులుగా, మీరు వారి హృదయాలలో చందా యొక్క ప్రాముఖ్యతను చొప్పించాలి మరియు జమాత్ కోసం వారి హృదయాలలో బాధను సృష్టించాలి మరియు వారి సామర్థ్యాన్ని బట్టి మాత్రమే వారిని చందా అడగాలి అని కూడ చెప్పేవారు. అలాంటప్పుడు సిగ్గుపడకూడదు, ఎందుకంటే జమాత్‌కు సేవ చేయడం మరియు జమాత్ కోసం సహాయం కోరడం మన విధి. వారు జమాత్ ఆస్తులను చూసుకున్నారు. జమాత్ సభ్యులు త్యాగం చేయడం వల్ల చందా లభిస్తుందని, ఆ సంపదను ఖర్చు చేయడం మరియు ఉపయోగించడంలో మనం అతిగా ఉండకూడదని వారు నొక్కి చెప్పారు. అవసరమైన వాటిని మాత్రమే కొనుగోలు చేయాలని మరియు అవసరానికి మించి ఖర్చు చేయకూడదు అని వారు చెప్పేవారు, 'నేను నా కొడుకు జమాత్‌కు విధేయుడిగా ఉన్నంత వరకు అతను నా కొడుకు. లేకపోతే, నాకు అతనితో ఎలాంటి సంబంధం లేదు లేదా అతని నుండి నేను ఏమీ ఆశించను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి తన క్షమా మరియు దయను ప్రసాదించుగాకా! , వారి స్థితిని ఉన్నతీకరించి, వారి సంతానం వారి సద్గుణాల వారసత్వాన్ని కొనసాగించేలా చేయుగాకా!.

తదుపరి అంత్యక్రియలు అమెరికాలో మిషనరీగా ఉన్న గౌరవనీయులైన ముబాషర్ అహ్మద్ సాహిబ్ భార్య నుస్రత్ జహాన్ అహ్మద్ సాహిబా గారిది. వారు ఇటీవలే మృతి చెందారు. ఇన్నా లిల్లాహ్ వ ఇన్నా ఇలాహి రాజివూన్.
మృతురాలు భర్త మరియు ముగ్గురు పిల్లలతో 1972లో అమెరికా వెళ్లి వాషింగ్టన్‌లో స్థిరపడింది. 1988 లో, ఆమె భర్త తన జీవితాన్ని అంకితం చేయగలిగారు, అమెరికాలో మృతురాలు చాలా సరళంగా మరియు సంతృప్తితో జీవించారు. ఆమె భర్త ముబాషర్ సాహిబ్ తన జీవితాన్ని అంకితం చేసినప్పటి నుండి, వారు మిషనరీ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆమె వారితో చాలా సరళంగా మరియు సంతృప్తితో జీవించింది. సర్వశక్తిమంతుడైన అల్లా దయతో, ఆమె వసియ్యత్ చేసింది. ఆమె చందా చెల్లించడంలో ముందుండేది. మరియు ఖిలాఫత్ పట్ల ప్రగాఢమైన ప్రేమను కలిగి ఉంది. 1977 నుండి 2007 వరకు, ఆమె లజ్నా ఇమాయిల్లా ఆధ్వర్యంలో వివిధ హెూదాల్లో పనిచేశారు. ఆమె స్థానిక ఉపాధ్యక్షురాలిగా, స్థానిక అధ్యక్షురాలిగా మరియు ఇతర ప్రాంతాలలో ప్రాంతీయ అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆమె ఇస్లాం అహ్మదీయత్ సందేశాన్ని ఎంతో (కృషి మరియు ఆసక్తితో ప్రచారం చేయడానికి కార్యక్రమాలను నిర్వహించింది. లజ్నా మరియు నాసిరత్ శిక్షణ కోసం ఆమె వివిధ కార్యక్రమాలను కూడా నిర్వహించింది. ఆమె తన పిల్లలకు మంచి మతపరమైన శిక్షణ కూడా ఇచ్చింది. అదేవిధంగా, ఆమె కూడా లౌకిక విద్యను పొందమని వారిని ప్రోత్సహించింది. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లా దయతో, ఆమె నలుగురు పిల్లలు జమాత్‌లో క్రియాశీల సభ్యులు మరియు విశ్వాసంతో సేవ చేస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లా మృతురాలి పట్ల క్షమా మరియు దయను చూపుగాకా!.మరియు ఆమె పిల్లలను ఆమె ప్రార్థనలు మరియు పుణ్యాలకు వారసులుగా చేయుగాకా!.

(1వ పేజీ తరువాత)

ఇందులో మఘ్రిబ్ నమాజ్ సమయాన్ని సూచించడం జరిగింది. (4) ఘసఖిల్లయిలి అనగా జుల్మతు అవ్వలి ల్లయిలి అనే అర్థానిస్తుంది. అనగా రాత్రి ప్రారంభమయ్యే సమయం. ఇందులో ఇషా నమాజ్ యొక్క సమయాన్ని సూచించడం జరిగింది. (5) ఖుర్‌ఆనల్ ఫజ్‌రి అని పలికి ఉదయపు నమాజ్ సమయాన్ని సూచించడం జరిగింది. ఖుర్‌ఆన్ పారాయణం కాకుండా మరే పారాయణం కూడ ఉదయం వేళ తప్పనిసరి అని విధించబడలేదు.

ఇన్న ఖుర్‌ఆనల్ ఫజ్‌రి కాన మష్‌హూద అహ్‌దీస్‌లో ఇలా పేర్కొనడం జరిగింది. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఉదయపు నమాజ్ సమయంలో పగలు కాపాల ఉండే దేవదూతలు వస్తుంటారు. రాత్రి కాపాల ఉన్న దేవదూతలు వెళ్ళిపోతుంటారు. ఆ దేవదూతలు అల్లాహ్ వద్దకు చేరుకున్నప్పుడు అల్లాహ్ వారిని ప్రశ్నించినప్పుడు వారు మేము ప్రపంచంలోకి వెళ్ళినప్పుడు నీ దాసులు నమాజ్ సల్పడాన్ని చూశాము, మేము తిరిగి వచ్చేటప్పుడు కూడ వారు నమాజ్ సల్పడాన్ని చూశాము అని సమాధానం ఇచ్చెదరు. అన్ అబీ హురైరత అనిన్నబ్బి సల్లల్లాహు అలైహి వసల్లమ ఖాల తష్‌హదుహు మలాఇకతు ల్లయిలి వమలాఇకతు న్నహారి (అల్ హదీస్)

దీని అర్థమేమనగా ఉదయపు నమాజ్‌ను గూర్చిన ప్రస్తావన ప్రత్యేకించి అల్లాహ్ తాలా ముందు ప్రస్తావించడం జరుగుతుంది. ఆ ప్రస్తావన ప్రత్యేకముగా స్వీకరించబడుతుంది. ఎందుకనగా ఆ సమయంలో మానవుడు తన ప్రియమైన నిద్రను వదిలి నమాజ్‌కోసం మేల్కొంటాడు. కావున ఉదయపు నమాజ్ అనగా వాస్తవానికి తహజ్జుద్ నమాజ్. నిస్సందేహముగా ఒక వ్యక్తి ఉదయపు నమాజ్‌ను సల్పుటను అలవర్చుకున్నచో, విశ్వాసంతో ఆ నమాజ్‌ను సల్పినచో మిగిలిన నమాజ్‌లన్నింటిని చాలా సులువుగా సలుపగలడు.

(తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 373, ప్రచురణ 2010 ఖాదియాన్).

---

దైవజనుల మౌల్వి హకీం గులాం అహ్మదీ ఇంజనీర్ జమ్ము నివాసులు, మౌల్వి గారు చాలా సాధారణ జీవన ప్రియులు, మాటకు కట్టుబడడం, నిర్మల హృదయంగల ప్రియులు, అంతే గాక అభిమానం, అప్యాయత అనే సుగంధ ద్రవ్యాలతో పరిమళించే హృదయం గలవారు, ధార్మిక అవసరాలను తీర్చుటలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారు, మౌల్వి గారు విజ్ఞానం, నైపుణ్యంలో ఆరితేరిన వారు, వారి ముఖంలో ధైర్యం, నమ్మకమనే తేజస్సు వెలువడుతూ ఉంటుంది, ఈ సంస్థ నిర్వాహణకు ప్రతి నెల రెండు రూపాలయల చొప్పున చందా చెల్లించుటకు సంతోషంతో ముందుకు వచ్చినవారు.అల్లాహుతాలా వారికి ప్రతిఫలం అంధించు గాకా! (ఆమీన్).

దైవజనులు సయ్యద్ ఫజల్‌షా లాహెూరు గారు జన్మ స్థలం జమ్ము ప్రాంతనివాసలు, నిర్మల మనస్థత్వం, స్వశ్ఛత, అభిమానం నిండిన మృదుస్వభావం గల వారు ప్రగాడ విశ్వాసపు కాంతితో ప్రదర్శించ వలసిన వినయ విధేయత, సద్భావనను, వినమ్రతతో అధ్భుతంగా ప్రదర్శించే వారు, స్వచ్ఛమైన, పవిత్రమైన, పరిపూర్ణమైన, విశ్వాసాన్ని హృదయ పూర్వకంగా కనబర్చేవారు, అల్లాహ్ పట్ల ప్రేమ, అనుబంధంలో ఉన్నత శిఖరాన్ని అదిరోహించిన వారు, – మాటకు కట్టుబడు తనం, విశ్వాస భరిత లక్షణాలు వారిలో ప్రత్యేకంగా కనువిందుచేయును. మరియు వారి తోడు అల్లుడు నాసిర్ షా కూడ నా భై అత్ పరంపంలో చేరినాడు, వారి మామగారు మున్షి కరం ఇలాహీ గారు కూడ నా ప్రియ మిత్రులలో ఒకరు.

(ఇజాలే అవ్‌హాం. రూహాని ఖజయిన్, సంపుట 3, పుట 530-532)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

## హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి అనుచరుల పలు విశ్వాస భరిత సంఘటణలు. హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి అల్లాహ్ తాలా అనుహు

తజ్కిరా గ్రంథములో 9 ప్రిబ్రవరి 1908 వ తేదిన ఒక దైవ వాణి వ్రాసియున్నది. ఆ రోజే 8 దైవవాణులు అవతరించినవి. అందులో ఒకటి “లా తక్తులూ జైనబ్” గలదు. (తజ్కిరా పుట635, నాల్గవ ఎడిషన్, 2004 సం॥)

దీని నేపథ్యంలో హ్జ్రత్ మస్లిహ్ మౌవూద్ రజిఅల్లాహు తాలా అనుహు ఇట్లు వివరించిరి. క్రీ॥ శ॥ 1908 ఆరంభములో స్వర్గీయ హాఫిజ్ అహ్మదుల్లా ఖాన్ గారి ఇద్దరు కుమార్తెల వివాహం కుదిరినది. వారిలో పెద్ద కూతురు పేరు జైనబ్, చిన్న కూతురు పేరు కుల్సూమ్. జైనబ్‌ను వివాహమాడుటకు మరికొందరు కూడ ముందుకు వచ్చిరి. (అందులో ఒక సంబంధము షేక్ అబ్దుర్రహ్మాన్ నుండి కూడ వచ్చినది.) జైనబ్ వివాహము వారితో జరపకూడదని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తలచిరి, కాని తమ అలవాటు ప్రకారం కొన్ని విషయాలలో అంతగా ఒత్తిడి చేసెవారు కాదు. అందుకే ఈ విషయంపై కూడ ఒత్తిడి చేయలేదు. ఆ రోజులలో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు “లా తక్తులూ జైనబ్” అనగా జైనబ్ ను హతమార్చవద్దని దైవ వాణి అందినది. స్వర్గీయ హాఫిజ్ అహ్మదుల్లా ఖాన్ గారు రెండవ వ్యక్తిని ఏదో కారణంచే ఇష్టపడలేదు. ఇక్కడ వివాహం జరుపకూడదను హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహా సముచిం కాదు , మిస్రి గారితో వివాహం చేయవలెనని దైవవాణి భావమని వారు భావించిరి. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సలహాను దైవవాణి రద్దు చేసినదని ఊహించిరి. ( “ లా తక్తులూ జైనబ్” అనగా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఏ సలహానైతే ఇచ్చినారో అది అల్లాహ్‌కు నచ్చలేదు. పైగా అందుకు భిన్నంగా ఉన్న రెండవ సంబంధమును అల్లాహ్ ఇష్టపడెను అని అర్ధం చేసుకొనిరి. ఏమైప్పటికి హాఫిజ్ గారు తమ కూతురు వివాహం మిస్రి గారితోనే జరిపించిరి.) ఈ దైవవాణి 9 ప్రిబ్రవరి 1908 వ తేదిన అందినది. 17 ప్రిబ్రవరి 1908 తేదిన జైనబ్ వివాహం మిస్రి గారితో జరిగినది. (హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఇట్లు తెల్పిరి:) ఈ తేది నాకు ఎలా గుర్తున్నదనగా ఇదే తేదిన మరో రెండు వివాహంలు జరిగినవి. అదే రోజు అనగా 17 తేదిన మా సోదరి ముభారక భేగం వివాహం కూడ జరిగినది. మెత్తంనకు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహాను పాటించుము, మిస్రి గారితో జైనబ్ వివాహం జరిపించకుము. ఒకవేళ మిస్రి గారితో వివాహం జరిగినచో ఈ వివాహం అతనిని మార్గ బ్రష్టున్ని చేయును, లేదా అతని నాశనంనకు మూలం అగునని అల్లాహ్ తాలా తన అభీష్టమును తెల్పెను. (నాశనంనకు దారి తీయును, లేదా మరణంనకు మూలమగును). అందువలన హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మిస్రి గారితో జైనబ్ వివాహం జరుగుతుందని ఊహించనే లేదు. కాని ఇంతలోనే జైనబ్ తండ్రి తప్పుగా అర్ధం చేసుకొనిరి. వాస్తవానికి ఆ వ్యక్తి ద్వారా చాలా పెద్ద ఉపద్రవము ఏర్పడునని (ఎందుకనగా తదపరి కాలంలో మిస్రి గారితో చాలా పెద్ద ఉపద్రవం ఏర్పడినది. ) కావున అతనితో జైనబ్ వివాహం జరిపించకుము. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సలహాను పాటించుము అని అల్లాహ్ తాలా తన అభీష్టమును తెలియపర్చెను. హాఫిజ్ అహ్మదుల్లా ఖాన్ గారికి ఇదే సలహా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇచ్చినట్లు సాక్ష్యములు కూడ గలవు. తదుపరి కాలంలో మిస్రి గారు జమాఅత్ ను వీడిపోయినప్పుడు ఫీర్ మన్జూర్ ముహమ్మద్ గారు నాకు ఇట్లు వ్రాసి పంపిరి. షేక్ అబ్దుర్రహ్మాన్ గారితో వివాహం చేయకూడదని హాఫిజ్ అహ్మదుల్లా ఖాన్ గారితో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పిరి. కాని హాఫిజ్ గారు ఈ విషయంను వినక వారితోనే వివాహం జరిపినప్పుడు నాకు చాలా కోపము వచ్చెను. దాంతో నేను హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదిలో హాజిరై, హుజూర్ దైవ అవతారులు. అవతారులు ఒక విషయం చెప్పినప్పుడు అనుచరులు పాటించవలెనని దైవ ఆదేశము గలదని , కాని హాఫిజ్ అహ్మదుల్లా గారు హుజూర్ గారి పట్ల అవిధేయత వహించిరని విన్నవించుకొంటిని. అందుకు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మీరు చెప్పిన విషయం సబబే. కాని నేను ఇటువంటి విషయములలో జోక్యం చేసుకోలేను అని తెల్పిరి.( హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి) ఎప్పుడైతే నాకు ఈ లేఖనం అందినదో ఆ సమయంలో ఈ లేఖనం గూర్చి నాలో ఎలాంటి అనుమానం లేకున్నను ఆ లేఖనం ఒక్కటే గలదని, మరేదైన లేఖనం లభించినచో బాగుండునని బాధ కల్గినది. ( మిస్రి గారు జమాఅత్‌ను వీడటం, తదుపరి పెద్ద ఉపద్రవం ఉద్భవించడం వెనుక గల రహస్యం వలన ఏదైన గట్టి ఆధారం లభించినచో బాగుండునని హ్కరజత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారి ఆశించిరి. మెత్తమునకు జరిగినది ఇలా వివరించిరి.) దేవుడు చేసినదేమనగా: రెండవ రోజే ముస్షి ఖుద్రతుల్లాహ్ గారి నుండి నాకు ఒక లేఖ అందినది. అందులో వారు ఇలా వ్రాసిరి: 1915వ సం॥లో నేను ఖాదియాన్‌కు వచ్చినప్పుడు ఏ మిత్రునితోనైన ఖుర్ఆన్ నేర్చుకుంటే బాగుండు ననిపించినది. అందువలన నేను హాఫిజ్ అహ్మదుల్లా గారి వద్ద ఖుర్ఆన్ నేర్చుకొవడం ప్రారంభించితిని. ఒకరోజు మాటల సందర్భములో వారు నాతో ఇలా అనిరి: హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నా కుమార్తె జైనబ్ వివాహం మరెవరితోనైన జరిపించమని నాకు సలహా నిచ్చిరి, కాని ఆ రోజులలోనే తమరిపై “లా తక్తులూ జైనబ్” అనే దైవవాణి అవతరించినది. అందువలన నేను హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహా సరైనది కాదని పొరపాటున భావించిన నేను షేక్ మిస్రి గారితోనే జైనబ్ వివాహం జరిపించితిని. కాని ఇప్పుడు షేక్ మిస్రి గారు నన్ను చాలా ఇబ్బందులకు గురి చేయుచున్నాడు. (ఇది స్వయంగా హాఫీజ్ అహ్మదుల్లా గారే చెప్పిరి) అంతేగాక అతను నాకు పెద్ద,పెద్ద కషాల్టలను తెచ్చిపెడుతున్నాడు. ఇదియంతయు నేను హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహాను పాటించకపోవడం వలన లభిస్తున్న ప్రతిఫలము. మరల హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అనుహ్ ఇలా తెల్పిరి: నాకు కూడ గుర్తున్న సంఘటణ ఏమనగా: ఒక సారి హ్జ్రత్ ఖలీఫా అవ్వల్ (ర.అ) కాలంలో షేక్ మిస్రి గారు తమ మామ గారిని వీధిలో కొట్టిరి . అందుకు హ్జ్రత్ ఖలీఫా అవ్వల్ (ర.అ) చాలా రోజుల వరకు మిస్రి గారిలో కోపమతో ఉండిరి. నేను చాలా రోజులు వారితో విన్నవించి క్షమింపజేసితిని. అందుకే ఈ దైవవాణి యెక్క అర్ధం ఏమనగామీరు జైనబ్ వివాహం షేక్ మిస్రి గారితో చేయకూడదని, లేనిచో ఆమే విశ్వాసం కూడ వృధా అగును అని ఈ దైవవాణి భావం ఉండేను. ఈ వివాహం వలన ఆమే విశ్వాసం కూడ వృధా అయినదని తరువాత జరిగిన సంఘటణల ద్వారా ఋజువు అయినది.

(సేకరణ: మిస్రి గారు ఖిలాఫత్ నుండి దూరమైన విషయం గూర్చిన ఉపన్యాసము–అన్వారుల్ ఉలూమ్, సంపుటి14, పుట 579–581)

హుజూరే అన్వర్ ఇట్లనిరి. మిస్రి గారి గూర్చి చాలా మందికి తెలియనందున కొంత వివరణ ఇచ్చెదను. ఇది అహ్మదియ్య చరిత్రకు చెందిన ఆంశం కావున నేను కొద్దిగా వివరించెదను. షేక్ అబ్దుర్రహ్మాన్ మిస్రి గారు హ్జ్రత్ మసీహ& మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. విధ్యావంతులు. హ్జ్రత్ ముస్లిహ్ మూవూద్ రజియల్లాహ్ తాలా అనుహు మరియు చౌద్రి నస్రుల్లాహ్ ఖాన్ గారు ఖర్చులు ఇచ్చి ఈజిప్టు పంపిరి. వారు ఈజిప్టు వెళ్ళగా కొంత ప్రయోజనం కూడ కల్గినది. మిసర్ పోయినందుకు మిస్రి అనబడిరి.

(సేకరణ:మిస్రి గారు ఖిలాఫత్ నుండి దూరమైన విషయం గూర్చిన ఉపన్యాసము–అన్వారుల్ ఉలూమ్, సంపుటి14, పుట 579)

తరువాత ఒకప్పుడు హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అనుహు గారిని వారు విభేధించిరి. ఈ విభేధము వలన వారికి వ్యతిరేకంగా చాలా మాట్లడిరి. జమాఅత్ లో ఉపద్రవం సృష్ఠించుటకు ప్రయత్నించిరి. కాని అల్లాహ్ తాలా జమాఅత్ ను రక్షించెను. వారి స్థితి ఏమిటో జమాఅతీఁ లోని పలు సభ్యులకు వ్యక్తిగతంగా, సత్యస్వప్నం ద్వారా కూడ అల్లాహ్ తాలా తెల్పెను. జమాఅత్‌లో మిస్రి గారికి ఎంత గౌరవం ఉండెనో దానిని ఇట్లు అంచన వేయవచ్చును హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజిఅల్లాహ్ తాలా స్వయంగా ఇట్లనిరి. ఆఫ్రికా నుండి ఒక మిత్రుడు నాకు ఇట్లు ఉత్తరం వ్రాసెను. మిస్రి గారు జమాఅత్ నుండి విడిపోయునందుకు నాకు భయము కల్గుచున్నది . ఇంత గొప్పవ్యక్తి విశ్వాసము వృధా అయినప్పుడు మా విశ్వాసం ఏ స్థాయి కల్గినది. వారికి నేను ఇట్లు సమాధానం ఇచ్చితిని ఎవరు గొప్ప అని నిర్ణయించేది అల్లాహ్ తాలా. మీరు గొప్పగా భావించె వారిని అల్లాహ్ తాలా జమాఅత్ నుండి దూరం చేసి, మిమ్ములను జమాఅత్ లో ఉంచినప్పుడు వారు గొప్ప కాదు. మీరే గొప్పవారు. మిస్రి గారు జమాఅత్ లో ఉన్నంత వరకు చాలా గొప్పగా భావించ బడే వారు కాని, నేడు వారేస్థాయిని కల్గిలేరు.

(సేకరణ:మిస్రి గారు ఖిలాఫత్ నుండి దూరమైన విషయం గూర్చిన ఉపన్యాసము–అన్వారుల్ ఉలూమ్, సంపుటి14, పుట 564)

ఏది ఏమైనప్పటికి మిస్రిగారు జమాఅత్‌లో ఉన్నంత వరకే ఉన్నతమైన

వ్యక్తిగా గుర్తించబడెవారు, నేడు వారిని చూసినచో వారిని లెక్క చేయువారు ఎవరు లేరు. ఆ విభేదముల తదుపరి లేదా జమాఅత్ వీడిన తరువాత స్వయంగా మిస్రిగారు లాతక్తులు జైనబ్ అనే దైవవాణిని వివరించుచు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి నా వివాహ విషయంలో దైవవాణి అందినది. దాని యొక్కముఖ్యోద్దేశం కూడ నేనే అని తన గొప్పతనంను తానే చాటుకోవడానికి ప్రయత్నించాడు. కాని హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఆ దైవవాణితో ఇతర దైవవాణిలను సమకూర్చి ఎపుడైతే దాని వాస్తవమును తెల్పినాడో మరియు జమాఅత్ సభ్యులలో అనేకులు ఆ వాస్తనాన్ని ప్రచారం చేయసాగిరో మిస్రిగారు స్వయంగా నా శ్రీమతి అయిన జైనాబ్‌ను ఈ విషయములో ఎందుకు లాగుచున్నారు అని ప్రశ్నించడం మొదలు పెట్టాడు. వాస్తవానికి హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఆ దైవవాణి వాస్తవాన్ని తెలుపుటకు గల కారణం కేవలం ఆదైవ వాణి ఎలా పూర్తి అయినదో నిరూపించడమే ప్రధాన లక్ష్యం.

హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి – "ఇప్పుడు చూడండి ఇది ఎంత గొప్ప భవిష్యవాణియో, దినిని గూర్చి మిస్రిగారు స్వయంగా మనకు ఆసక్తి కల్గించెను. గమనించవలసిన విషయం ఏమిటనగా అతని శ్రీమతికి ఇలాంటి ఒక దైవవాణి ఉన్నదని గుర్తున్నది నా తండ్రి ఆ దైవవాణిని నాకు సంబంధించినది గానే భావించాడని మిస్రిగారి శ్రీమతియె స్వయంగా పేర్కొన్నది. అందుకొరకే ఆవిడ ఆలోచనలు ఆదైవవాణి వైపు మళ్ళినవి. అదే విధముగా మిస్రీగారిఆలోచనలు కూడ ఆ దైవవాణి వైపుకు మళ్ళినవి. సుమారుగా ఈ విషయం మనతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చెది. వీరి వలనే తొందరగా బహిర్గతమైనదని హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) వ్యక్తపరిచిరి.

హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు వారి వ్యవహారమును "మేక స్వయంగా కత్తిని తెచ్చినట్లు గలదు" అని సామెత రూపంలో వివరించిరి. చెప్పుకొదగిన విషయం ఏమిటనగా ఒక వ్యక్తి మేకను హలాల్ చేయడం కొరకు కత్తిని శుభ్రపరచి ఎక్కడో పెట్టి మరిచిపోయాడటా ఆపై పిల్లలు ఆటలు ఆడుచు ఆ కత్తిపై మట్టి పోయగా ఆ కత్తి దొరకలేదట. తన చర్యకు ఆశ్చర్యపోతు ప్రక్కకు నిలబడి కత్తి కోసం ఆలోచించసాగెనటా. ఈ విషయం తెలిసిన మేక సంతోషంతో తన కాళితో మట్టిని వెదజల్లడం ప్రారంభించెనటా, కొద్ది సెపటికే ఆ మట్టి తోలగిపోవడంతోనే పదునైన కత్తి కనిపించినదట, ఆ వ్యక్తి ఆ కత్తిని తీసుకొని వెంటనే మేకను హలాల్ చేయడం జరిగినదటా. అందువలనె ఆనాటినుండి నేటివరకు అరబ్ దేశంలో ఈ సామేత ప్రాముఖ్యతను సంతరించుకొన్నదటా. అందు మూలంగానే ఏ వ్యక్తైన్న స్వయంగా తన నశమను తనె కొని తెచుకొన్నచో అతనిని గూర్చి మేక స్వయంగా కత్తిని తెచ్చినట్లు అనే సామేతను చెప్పుకోవడం జరుగుతుందటా.

హ్జ్రత్ ముస్తిహ్ మౌవూద్ (ర.అ) ఈ ఘటణ ద్వారా మరో ఫలితము వెలకితీయడం జరిగినది. ఆ ఫలితము అందరు స్వీకరించదగినదే. అది ఏమనగా ఒకవేళ హాఫీజ్ గారు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహాను పాటించి అతని కూతురు వివాహం మిస్రి గారతో జరిపించనిచో హాఫిస్ గారి విశ్వాసం కూడ వృదా అయ్యోది కాదు. కావున ఎల్లప్పుడు అవతారుల సలహాను విశ్వాసులు తూచ తప్పక పాటించవలెను. మరియు వాటిని అర్ధం చేసుకోనలెయును. స్వంత అభిప్రాయాలకు ప్రమోయం కల్పించకుండ అక్షరం తప్పకుండా పాటించినచో విశ్వాసం ఏనాడు వృదాకాదు.

హ్జ్రత్ ముస్లిహ్ మౌవుద్ (ర.అ) మరో సంఘటణ ప్రస్థావించుతు ఈ విధంగా తెల్పెను, మౌల్వి ముహమ్మద్ అహ్సన్ గారి చాలా తోందర స్వభావం గల వ్యక్తులు ఒక సారి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు బసర్వావైపు కాలినడక కోసం వెళ్ళుచు (మధ్య మార్గంలో) మానవుని వాక్యములలో, దేవుని వాక్యములలో చాలా వ్యత్యాసం ఉండును అనిరి. ఆపై తమపై అవతరించిన ఒక దైవవాణిని వినిపించి ఇది ఒక దైవవాణి. ఇందుకు భిన్నంగా హరిరీ యొక్క కావ్యములు కూడ గలవు. ఈ రెండింటి వ్యత్యాసాలను గమనించండి అని సూచించిరి.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(వ్రాసేవారు ఇలా వ్రాసిరి). మౌల్వి ముహమ్మద్ అహ్సన్‌గారు పూర్తిగా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మాటను శ్రద్దగా వినకుండానే దైవవాణి అని హరీరీ కావ్యముగా భవించి ఈ కావ్యములో సరైన భావంలేదని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారితో విన్నవించిరి. అందుకు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆశ్చర్యంతో ఇది దైవవాణి అని తెల్పగా వెంటనే సుభహానల్లా! ఈ కావ్యము ఎంతో మధురమైనదిగా ఉన్నదనిరి. (సేకరణ అల్‌ఫజల్ 30 మే 1959 పుట4,సంచిక 127 సంపుటి 48/బి) అ ం ద ౕ ు వ ల నే ఏవిషయంలోనైనా, ఏదైన నిర్ణయం తీసుకోదలచినచో తొందర పడకూడదు. నేడు ప్రపంచపు నలు మూలలో గల దేశములన్నియు హ్జ్రత్ మసీహ్ మౌవూద్‌ను గుర్చి చర్చించుకొనుచున్న విషయమును గుర్తు చేస్తు హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఒక సంఘటణను తెల్పిరి. ఒకసారి ఒక సిక్కు వ్యక్తి తన వద్దకు వచ్చి మీ పెదనాన్న మిర్జా గలాం ఖాదిర్‌గారు అత్యున్నతమైన కొలవులో ఉన్నందువలన చాలా ప్రసిద్ధి గాంచిరి. కాని మీ తండ్రిగారైన మిర్జా గులాం అహ్మద్ గారితో ఎవరికి పరిచయం లేనందు వలన వారని ఎవరు గుర్తించెవారు కారు ఒకసారి మా నాన్నగారు మీ తాతగారైన మిర్జా గులాం ముర్తజా గారిని కలిసినప్పుడు. మీకు మరో కూమారుడు ఉన్నాడని తెలిసినది, అతను ఎక్కడ ఉన్నాడు అని ప్రశ్నించగా మీతాతగారు. అతడు రోజు అంతయు మస్జిద్‌లోనే గడుపుతాడు. ఖర్‌ఆన్ పఠనము చేస్తూ ఉంటాడు, అతడు ఎలా తన జీవనం కొనసాగిస్తాడో అనే దిగులు రోజు రోజుకు నాలో పెరుగుచున్నది. అతను ఏదైన ఉధ్యోగం చేస్తుంటే చూడలనే కోరిక నాలో ఉన్నది. అందుకే నేను అతను కొరకు ఏదైన ఉధ్యోగంను చూసినచో అతను నిరాకరించడం జరుగుచున్నది. కావున మీరు అతని వద్దకు వెళ్ళి జీవనోపాధిని గూర్చి ఆలోచించమని చెప్పండి అని మా నానగారితో ప్రాధేయపడిరి. అందుకు మా నాన్నగారు మీ తాతగారి ఆవేధనను మీ తండ్రిగారికి విన్నవించగా మీ తండ్రిగారు మానాన్నగారితో వారు అనవసరంగా నా గూర్చి ఆవేధన చెందుతున్నారు. ఎవరికొరకు నేను ఈ ప్రపంచ ఉధ్యోగాలు చేయాలి. ఎవరికొలువులోనైతే నేను చేరదల్చుకున్నానో అతని కొలవులో చేరినాను. నాకు ఈ ప్రపంచ ఉధ్యోగాలతో సంబంధము లేదని మీరు మా తండ్రిగారితో (అనగా గులాం ముర్తజా గారితో) చెప్పండి అని సమాధనం ఇచ్చిరి. (హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) మరల తెలుపుచూ) ఆ సమాధనం ఆ సిక్కు వ్యక్తిపై ఎంతటి ప్రభావం చూపినదనగా ఆ వ్యక్తి ఎనాడు నన్ను కలసిన, హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సల్లాం గారి ప్రస్తావన వచ్చిన ఆ వ్యక్తి కంటిలో కన్నీరు వచ్చేది. (మరల ఆ వ్యక్తిని గూర్చి వివరిస్తు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి) ఒక రోజు మసీద్ ముభారక్‌లో నా వద్దకు ఆ వ్యక్తి వచ్చి ఎక్కి ఎక్కి ఏడ్వసాగిరి. ఏమి జరిగినదని నేను ప్రశ్నించగా అతను ఈ రోజు నాపై చాలా దౌర్జ్యణ్యం జరిగినది. ఈ రోజు నేను బహిష్తి ముఖ్‌బరాకు వెళ్ళి మిర్జాగారి సమాది వద్ద సాష్టంగం చెయుచుండగా ఒక అహ్మదీ నన్ను అడ్డుకొనెను. వాస్తవానికి అతని ధర్మం వేరు. నా ధర్మం వేరు. ఒక వేళ అహ్మది సమాదుల వద్ద సాష్టాంగం చేయదలచుకొనిచో చేయకండి. మేము సిక్కులము, మేము సాష్టాంగం చేస్తుంటాము. అలాంటప్పుడు ఆ అహ్మది నన్ను ఎందుకు అడ్డుకున్నాడు. ఈ సంఘటణ వివరిస్తూ హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఒక వినూత్నమైన సత్యాన్ని తెల్పిరి అది ఏమనగా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒంటరిగా ఆరాధనలు చేసేవారు. వారిని గూర్చి తెలిసిన వారందరిపై వారి ఆరధానల ప్రభావం అధికంగా పడేది. అందువలనే వారు ముస్లిమేతరులైన కూడ హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమ పదించిన తరువాత వారి సమాదిని సందర్శించుటకు వచ్చేవారు.

హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) మరో సంఘటణను వివరిస్తూ ఇలా తెల్పసాగిరి: మౌల్వి ముహమ్మద్ హుస్సేన్ బటాల్విగారు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి మిత్రుడు. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వాగ్దానం చేసిన తదుపరి బటాల్వి గారునేనే ఈ వ్యక్తికి కీర్తి ప్రతిష్ఠలు కల్పించినాను,


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ఇప్పుడు నేనే ఇతని కీర్తి ప్రతిష్ఠలను తగ్గించేదనని చెప్పుకొనేడి వాడు. కాని అల్లాహ్‌తాలా మౌల్వి ముహమ్మద్ హుస్సైన్ నామరూపాలు లేకుండ చేసినాడు. అందుకు భిన్నంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నామమును ప్రపంచంలో వ్యాపింపజేసాడు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఆ సంఘటణను కొనసాగించుచు మరల ఇలా తెల్పెను. మౌల్వి ముహమ్మద్ హుస్సైను గారి ఒక కుమారుడు ఆర్యధర్మమును స్వీకరించెను. ఆ విషయం తెలిసిన వెంటనే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు అతనిని ఖాదియాన్‌కు పిలిపించి నచ్చజెప్పగా అతను మరల ఇస్లాంను స్వీకరించెను. ఈ విషయంపై మౌల్వి ముహమ్మద్ హుస్సైన్ బటాల్వి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారికి కృతజ్ఞతలు తెల్పిరి. మరల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారి ఖిలాఫత్‌లో ఉద్భవించిన అంతర్గత, బహిర్గత ఉపద్రవములను గూర్చి ఇలా తెల్పసాగిరి. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమయంలో కూడ వ్యతిరేకత ఉన్నప్పటికి జమాఅత్ అభివృద్ధి పథంలో కొనసాగుతు పోయినది. నేడు కూడ అనేక రకాల ఎత్తుగడలను, వ్యతిరేకతలను మనం చూస్తూనే ఉన్నాము. అయిన కూడ అల్లాహ్ అనుగ్రహంతో జమాఅత్ అభివృద్ధి చెందుతూనే ఉంది. జమాఅత్ ముళ్లపై నడుచుకుంటూ తన స్థిరత్వానికి చేరుకున్నది. అల్లాహ్‌తాలా అనుగ్రహం ఎల్లప్పుడు ఈ జమాఅత్‌తోనే ఉన్నదనుటకు ఈ అంశంమే అతిపెద్ద సాక్ష్యం కాని ఈ భాగ్యాన్ని ఎల్లప్పటికి స్వంతం చేసుకోవడం కొరకు జమాఅత్ సభ్యులు ఎల్లప్పుడు దుఆలు చేస్తూనే ఉండాలి. (అల్‌ఫజల్ – 30 మే 1959......)

ఒకవేళ మనము దుఆలను వాటి నిబంధనలతో వేడుకొన్నచో దేవుని దయవలన నేడు గల, మరియు ఇకపై రాగల వ్యతిరేకతలన్నియు వాటంతట అవియే అంతమొందును. ఒక సందర్భంలో హజ్రత్ మౌల్వి అబ్దుల్ కరీంగారి (ర.అ) అమోగమైన త్యాగాలను ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి. హజ్రత్ హకీం నూరోద్దీన్ ప్రథమ ఖలీఫా గారికి అల్లాహ్ తాలా అత్యున్నత అధికారం గల ఉద్యోగమును కల్పించెను. ఆ ఉద్యోగం నుండి పదవి విరమణ పొందడంతో తమ స్వగ్రామంలో ఆ పనిని కొనసాగించెను. అచట వారికి చాలా ఆధరణ లభించినందున అతితొందరలో ప్రసిద్ధిచెందిరి. వారి స్వస్థతలం సర్‌గోదా జిల్లాలోని బెయిరా గ్రామం. ఆ గ్రామంలో పెద్ద పెద్ద భూస్వాములు గలరు. అందులోని అధికులంతా వీరి అనుచరులే. అచట వారి పని ఎంతో బాగా నడిచేది కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కలుసు కొనుటకు ఖాదియాన్ వచ్చిరి. కొన్ని రోజులు గడిచిన తదుపరి తిరుగు ప్రయాణం కొరకు సిద్ధమవుచుండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రపంచంకొరకు మీరు చాలా చేసినారు, ఇప్పుడు ఇచ్చటికి వచ్చియుండండి అని సలహానిచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహాను ఎంతగొప్పగా పాటించినారనగా ప్రథమ ఖలీఫాగారు వారి గృహ పరికారాలు, సామాగ్రీ తీసుకరావడం కొరకు బెయిరాకు వెళ్ళలేకుండా ఇతరులను పంపించి వారి సామాగ్రిని తెప్పించుకొనిరి. ఆ కాలంలో ఖాదియాన్‌లో ప్రాక్టిసు కొనసాగుతుందనే ఆశ కూడ ఏమాత్రం లేకుండెను. ఇచట ఒక పైసాకూడ ఇచ్చేవారు ఎవ్వరులేకుండిరి. అయినప్పటికి వారు ఎలాంటి ద్రిగ్భాంతి చెందలేదు. అట్టి పరిస్థితులలో కూడ వారికి ఎంతటి ప్రసిద్ధి లభించినదనగా చుట్టు ప్రక్కల గ్రామాలనుండి వైద్యంకొరకు వారి వద్దకు వచ్చేవారు. ఈ విధంగా వారికి ఎంతో కొంత ఆధాయం సమకూరేది. కాని హజ్రత్ అబ్దుల్ కరీం గారి త్యగస్పూర్తి ఎంతగొప్పదనగా వారికి ఆధాయం సమకూరే అవకాశమే లేకుండెను. ఎక్కడనుండి జీతం వచ్చెదికాదు. ఎవరు ఫీజు చెల్లించెవారుకాదు. ఎవరు పించన్లు ఇచ్చెవారు కాదు. ఏచోటునుండి ఎలాంటి ఆధాయ మార్గం లేకుండెను. అయినప్పటికి వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సెక్రటరిగా పని చేసేవారు. (హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) తన ప్రసంగమును కొనసాగిస్తూ ఇలాతెల్పిరి) నేడు ఎన్ని కార్యలయములైతే పనిచెయుచున్నవో ఆ పనినంతయు ఒక్కడే చేసేవారు. అయినప్పటికి వారి ఖర్చుల కొరకు ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేని పరిస్థితి. ఇది కూడ నిర్మానుశ్య ఎడారి ప్రాంతములో తనను త్యాగము చేసుకొను ఉదాహరణ లాంటిదే.

ఇట్టి ఉదాహరణలను మన పూర్వీకులు నెలకొల్పిరి. కావున ధార్మిక సేవ కొరకు ఎవరైతే తమనుతాము అంకితం చేసుకొన్నారో వారు అనుక్షణం ఈ విషయాలను గమనించుతూ వాటిని అనుసరించవలసిన అవసరం ఎంతైన గలదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల హజ్రత్ మౌల్వి అబ్దుల్ కరీం గారికి ఎంతటి అభిమానం గలదో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) దానిని వివరిస్తు ఇలా తెల్పిరి. మౌల్వి అబ్దుల్ కరీం గారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపట్ల ఎంత స్వచ్ఛమైన అభిమానం వుండేదనగా దానిని అర్థం చేసుకోదలచినచో కేవలం ఆకాలంలో వారి ఇరువురిని చూసినవారే అర్థం చేసుకోగలరు. ఇతరులు ఏ మాత్రం అంచనా కూడ వేయలేరు. నా 15.16 వ సంవత్సరములో వయస్సులో మౌల్విగారు పరమపదించిరి. అయినను నేను 12 సం॥ వయస్సు నుండే వారి అభిమానాన్ని గూర్తించాను. అనగా నేను బాల్యంలో నుంటిని. ఆ వయస్సులో కూడ మౌల్విగారి రెండు విధానాలు నాపై చాలా ప్రభావాన్ని చూపినాయి. వాటిని నేను ఏనాడు మరచిపోలేను. అందులో ఒకటి వారి మంచినీళ్లు త్రాచే విధానం, రెండవది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల వారి అభిమానం. మౌల్విసాహెబ్ చల్లటి నీటినే అధికంగా ఇష్టపడేవారు. మరయు చాలా ఇష్టంగా త్రాగేవారు. త్రాగుతున్న సమయంలో గట్, గట్ అనేశబ్దాలు వచ్చేవి. అలా అల్లాహ్‌తాలా వారికొరకు స్వర్గపు బహుమానాలన్నియు ఒకే చోట ఏకం చేసి పంపినాడనిసించును. (సేకరణ ఖత్బాతే మహమూద్ సంపుటి 14, పుట 121–122) కొన్ని బుక్కల నీళ్లు త్రాగగానే అల్‌హంద్‌లిల్లా అనేవారు

(సేకరణ ఖత్బాతేమహమూద్ సంపుటి 24, పుట 158)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) తన ప్రసంగమును కొనసాగించుచు మరల ఇలా తెల్పిరి. ఆ కాలంలో ఈ మస్జిద్ అక్సా యొక్క భావినీరు చాలా ప్రాముఖ్యతను సంతరించుకొన్నని. నేడు ఈ నీటిని గూర్చి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు కారణమేమిటో తెలియడం లేదు. మౌల్విగారి ఆనవాయితి ఎలా ఉండెననగా సోదరులారా! ఎవరైన నీళ్లను త్రాగించి పుణ్యం కట్టుకోండి అని అనేవారు. ఎప్పుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు సమావేశంలో ఉన్నచో నిశబ్ధంగా ఉండేవారు, లేనిచో, మెట్లవద్ద ఎదురుచూచుతు నిళ్ళు తెచ్చేవారినుండి చెంబు తీసుకొని మూతికి తగలించి త్రాగేవారు. రెండవ ప్రత్యేకత ఏమిటనగా మౌల్విగారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదిలో కూర్చున్నచో తన కళ్లతో హుజూర్ గారి శరీరంనుండి ఏదో వస్తువు తీసుకొని భుజించినట్లు తలపించేది. ఆ సమయంలో మౌల్వి గారి ముఖంపై తేజోవంతమైన, సుందరమైన ఒక తోట ఆహ్లాదమాడుచున్నట్లు తలపించేది. అంతేగాకా వారి ముఖపు అణువణువూ నూతన ఆనందపు అలలతో తూలనాడేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ గారి సంభాషణలను ముసి ముసి నవ్వులతో ఆలకించే వారి విధానం, మరియు మెలికలు తిరుగుచు ప్రశంచిచు విధానం, ఎవరి కనులకైన మిరిమిట్లు గొలిపేవి. అట్టి విధానాలలో కొద్ది భాగమునైన నేను మరెవరిలోనైన చూచినచో అవి కేవలం క్రీ.శే॥ హాఫీజ్ రోషన్ అలిగారిలో చూడడం జరిగినది. మొత్తమునకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల మౌల్వి అబ్దుల్ కరీం గారికి చాలా అసాధారణమైన అభిమానం ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి కూడ హజ్రత్ మౌల్వి గారిపట్ల అదే విధమైన అప్యాయత ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనవాయితి ఏమిటనగా ప్రతి రోజు మఘ్‌రిబ్ నమాజ్ తదుపరి కూర్చోని చర్చాగోష్ఠి నిర్వహించేవారు. కాని మౌల్విసాహెబ్ గారి మరణం తదుపరి ఆ ఆనవాయితిని వీడడం జరిగినది. – హుజూర్! మీరు ఈ మధ్యకాలంలో చర్చాగోష్ఠి నిర్వహించడం లేదని ఎవరో ఒకరు అడుగగా మౌల్వి అబ్దుల్ కరీం గారి స్థానంను ఖాళీగా చూస్తుంటే భాద కల్గుతుందని సమాధానం ఇచ్చిరి. వాస్తవానికి అల్లాహ్: తాలా సజీవుడు మరియు మరల జీవితాన్ని ప్రసాదిస్తాడనే విశ్వాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 24 AUG 2023 Issue No. 34.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అలైహిస్సలాం ను మించి మరెవరికి తెలుసును. కావున ఇది ఒకవైపు ప్రేమ కాదు. (సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుట 14 పుట 122)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి వారి అనుచరుల పట్ల చాలా ప్రేమాభిమానంలు ఉండేవి. అందుకుసంబంధించిన ఒక సంఘటణ హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి: నాకు గుర్తున్న విషయమేమనగా ఖాదియాన్‌లో ఒకసారి ఒక వ్యక్తి హజ్రత్ మౌల్వి అబ్దుల్ కరీంగారిని దుర్భాషలాడగా. జనులు అతనిని కొట్టడం ప్రారంభించెను ఆ వ్యక్తి మొండివాడు. జనులు అతనిని కొట్టుచున్న కూడ నేను ఇలానే అంటుంటాను అని అనేడి వాడు. జనులు ఇంకా కొట్టెవారు, ఈ తగువులాట పెరిగి పెద్దదైనది. (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ గారు వివరిస్తూ) ఆ సమయంలో మేము బాలలము, మా కొరకు అది ఒక తమాషాగా మారినది. అతను తన్నులు తింటూనే నేను ఇలాగే అంటాను అని అనేడివాడు. జనులు ఆ వ్యక్తిని కొట్టేవారు. అలా కొట్టి, కొట్టి వారే అలసిపోయెవారు ఆ రోజులలో ఒక అహ్మదీయేతర ఉస్తాద్ హజ్రత్ హకీం నూరోద్దీన్ ప్రధమ ఖలీపా గారి వద్దకు (ఆ సమయంలో వారు ఖలీపాగా లేకుండిరి) వైద్యం కొరకు వచ్చెను, ఎప్పుడైతే అతను ఆ అరుపులను వినేనో అతడు కూడ ఇలా చేస్తే పుణ్యం వస్తుందనే నేసంతో నేనెందుకు ఆ పుణ్యంను వదులుకోవాలి. నేను కూడ భాగాస్వామిని అవుతానని అతను కూడ ఆ తగువులాట వద్దకు చేరుకొని వాస్తవం తెలియకున్నను ఆ ఉస్తాద్ ఆ వ్యక్తిని ఎత్తుకొని వెదురు కర్ర తిప్పినట్లు తిప్పినేలకు కొట్టెను. అయిన కూడ ఆ మొండి ఘట్టం క్రింద పడి కూడ నేను అలానే అంటాను అని అనేవాడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ ఘటణ గూర్చి తెలియగానే వారు చాలా అయిష్టతను ప్రదర్శించి ఇదేనా మన సంస్కృతి? అని ప్రశ్నించిరి. చూడండి జనులు రోజు నన్ను తిడుతుంటారు, వారు తిట్టినంత మత్రమున నాకు ఏమి నష్టం వాటిల్లినది? ఒకవేళ ఆ వ్యక్తి కొన్ని దుర్భాష పదాలు మౌల్విగారిని వాడడంవలన ఏ నష్టం వాటిల్లినది? (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ.) తన ప్రసంగాన్ని కొనసాగించుచు) ఇతరులు వేరు స్వయాన మా తాతాగారు మీర్ నాసిర్ నవాబ్ గారు ఎప్పుడైతే ఆ కోలహలాన్ని చూసిరో వెంటనే అచటకు చేరుకొని మీరందరు ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నారాన్నిరు? ఎందుకు అతనిని కొట్టుచున్నారని హితబోధ చేస్తుండగా ఇంక హితబోధ పూర్తి కాక ముందే ఆ వ్యక్తి మళ్లి హజ్రత్ అబ్దుల్ కరీంగారిని గూర్చి ఆదుర్భాష పధాలు వాడగా మీర్ నాసిర్ నవాబ్ గారు స్వయంగా అతనికి రెండు మూడు చెప్పదెబ్బలు కొట్టిరి. (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ.) మరల ఇలా తెల్పసాగిరి) కొన్ని సందర్భాలలో కొందరు ఇలాంటి పనులు చేస్తూంటారు అవి చెడుని అయిన సరే వాస్తవానికి సమయం కొసమే ఎదురుచూపు, ఆ సమయం వచ్చిరాగానే ప్రజలందరు అతనివైపు ఆకర్షితులవుతారు,

(సేకరణ:అల్ ఫజల్ 5 జూన్ 1948 పుట 6, సంచిక 127, సంపుట 2)

అయిన కూడ మనకు మన ఆలోచనలను అదుపు చేసుకొనే అలవాటు ఉండవలెను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక అనుచరుడు హజ్రత్ మున్షి అరోడే ఖాన్ గారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల చాలా అభిమానం ఉండేది. మున్షి గారు కపూర్తల నీవాసులు, కపూర్తల జమాఅత్ యొక్క విశ్వసనీయతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అనేక సందర్భాలలో పొగడ్తుండే వారు. అంతేగాక కపూర్తల జమాఅత్ సభ్యుల నామముపై ఒక లేఖ కూడ వ్రాసిరి. ఆ లేఖ నేటికి వారు భద్రపర్చుకొనిరి. వారు చూపించిన విశ్వసనీయతకు వీరు స్వర్గంలో నా వెంట ఉంటారు అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పొగడడం జరిగినది. వారు పధే పధే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కపూర్తలకు రమ్మని ఆహ్వానించేవారు. అందుకు హుజూరు గారు సమయం దొరికనప్పుడు వచ్చెదనని వాగ్ధానం కూడ చేసిరి. ఒక సారి సమయం దొరికినప్పుడు సమాచారం ఇచ్చె అవకాశం లేనందున అకస్మాత్తుగా సమాచారం లేకుండానే కపూర్తల రైల్వే స్టేషన్‌కు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేరుకొనిరి. కపూర్తల స్టేషన్‌లో ఒక వ్యతిరేకుడు హుజూర్ గారిని చూడగానే గుర్తు పట్టెను, అతడు వ్యతిరేకుడైనను గొప్పవారి ప్రభావం వారిపై పడుతూనే ఉంటుంది. (మున్షి అరోడే ఖాన్ గారు తెలియజేసిన విషయం ఏమనగా) మేమందరము ఒక దుకాణం వద్ద కూర్చోని మాట్లాడుకుంటున్నాము. ఆ వ్యక్తి పరుగెత్తుకుంటు వచ్చి మీ మిర్జా గారు వస్తున్నారని తెలిపెను. ఆ వార్త వినగానే తలపాగా, చెప్పులు అక్కడే వదిలి ఉట్టికాళ్ళతోనే స్టేషన్ వైపు పరుగెత్తుకెళ్ళాను, కొంత దూరం వెళ్లాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన ప్రాంతానికి వచ్చేంత అదృష్ఠవంతులమా అనే ఆలోచన వచ్చేసరికి సమాచారం ఇచ్చిన వారు వ్యక్తి వ్యతిరేకుడు కావున సరదా చేస్తున్నాడో, లేదా ఆట పట్టిస్తున్నాడో నని అతనిని మందలించడం ప్రారంభించాను. అక్కడే నిలబడి నీవు అబద్ధం చెబుతున్నావు, నీవు ఆట పట్టిస్తున్నావు అని తిట్టడం మొదలు పెట్టాను, కొంత సమయం తదుపరి బహుశా వచ్చిన రావచ్చును అనే ఆలోచన రాగానే మరల స్టేషన్ వైపు పరుగుతీశాను, మరల మాకు అంతటి భాగ్యామా? అని ఆ వ్యక్తిని కోపగించుకుంటు నిలుచున్నాను. అందుకు ఆ వ్యక్తి నన్ను తిట్టకండి కావలసినచో నేను కూడ మీ వెంటనే వస్తాను పదండి అంటు ముందుకు సాగినాడు. మొత్తంనకు నేను కొంత సమయం పరుగెత్తేవాడిని. మరికొంత సమయం నిలబడి ఉండేవాడిని. ఆ విధంగానే నేను కొద్ది దూరం ముందుకు వెళ్లగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు రావడానిని గమనించాను, ఈ పిచ్చితనమే అభిమానమునకు చిహ్నము మరియు వారి ప్రియమైన ఆ మహనుభావుడి ఆలోచన రాగానే అంతటి మహానుభావుడు మా వద్దకు ఎలా వచ్చును అనే ఆలోచన కల్గుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పరమపదించిన పిదప ఒకసారి మున్షి అరోడేఖాన్ గారు ఖాదియాన్ వచ్చిరి. ఆ సమయంలో నన్ను కలుసుకోవాలని ఉన్నదని, అందుకు అనుమతించవలెనని సందేశం పంపిరి. నేను వారిని కలవడం కొరకు బయటికి రాగానే వారి చేతిలోని రెండు, మూడు అష్రఫియా (నాటి రూపాయలు) లను అమ్మజాన్ గారికి ఇవ్వండి అంటునాకు ఇచ్చెను. వారు ఆ సమయంలో అమ్మాజాన్ అని పిలిచారో లేదా అమ్మిజాన్ అని పిలిచారో నాకు సరిగా గుర్తకులేదు. మొత్తమునకు అమ్మా అనే అర్థమునిచ్చె పదమును మాత్రము తప్పకుండ వాడినారు, ఆ తరువాత వారు రోదించసాగిరి. ఎక్కి ఎక్కి ఏడ్చుచూ తన శరీరమంతయు వణుకు విధముగా ఆవేధనతో రోదించసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జ్ఞాపకం వారిని రోదించుచున్నదని మొదట భావించిన నేను వారి రోధన విధానం పరిశీలించగా మరో విషయం వారిని భాదించుచున్నదని అర్థం చేసుకున్నాను, మొత్తమునకు వారు అర గంట వరకు రోదించసాగిరి. కారణం ఏమిటో తెలుసుకొనుటకు నేను ప్రయత్నాంచినప్పటికి. వారి ఆవేధన వలన సమాధానం చెప్పలేకపోయిరి. చివరికి వారు స్థిమితులైన తదుపరి వారు ఇలా సమాధానం తెల్పిరి. నేను బైఅత్ చేసిన సమయంలో నా జీతం 7 రూపాయలు, ఆ జీతంలో నుండి అన్ని ఖర్చులను వెల్లబుచ్చుకొని నేనే స్యయంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ కాళి నడకన ఖాదియాన్‌కు చేరుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కలుసుకోవాలని ఆ జీతంలోనుండి కొద్ది కొద్దిగా దాచుకునే వాడిని. కొంత కాలనికి నా జీతం పెరిగినది. దాని వలన ఖాదియాన్‌కు వెళ్ళినాక హుజూర్ గారికి కొంత ధనాన్ని బహుమానంగా ఇవ్వవలననే కోరిక నాలో పెరిగినది. ఆ కోరిక చివరికి హుజూర్ గారికి బంగారమును బహుమానంగా ఇవ్వవలననే విధముగా మారినది. అందుకొరకే మరికొంత ధనాన్ని సమాకూర్చుడం ప్రారంభించాను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూసి చాలా కాలమైనదని భయం కల్గినందున బంగారం కొరకు డబ్బులు ప్రోగుచేయుటను నిలిపి ఇప్పటివరకు ప్రోగుచేసిన డబ్బును హజ్రత్ మసీహ్ మౌవూద్ గారికి అందించవలెననే తపనతో ఖాదియాన్ చేరుకున్నాను, ఇంతకాలం నేను కేవలం ఈ ముడు ఫౌండులనే జమ చేసాను. నేనే స్వయంగా హుజూర్ గారి సన్నిదికి చేరుకొని వారికి బహుకరించాలి అని నిర్ణయించుకున్నాను కాని ఇంతలోనే వారు పరమపదించారు. (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి) ఈ విధంగా మున్షిగారి 30 సం॥ జీవితం కోరికతోనే గడిచిపోయినది. వారి కోరికను నెరవేర్చుకోవడం కొరకు వారు కష్టపడిరి. కాని వారి కోరిక నేరవేరే సమయం నాటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పరమపదించిరి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz